కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రిక
కార్యాలయం నందు పని చేయుటకు
డిటిపి ఆపరేటర్ కావలెను.
సెల్: 9393949345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.


RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 12 విశాఖపట్నం, 14 అక్టోబరు 2023 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## 2024 ఎన్నికల్లో ప్రజాతీర్పు ఎటువైపో ?

### చంద్రబాబు అరెస్టుతో వాడివేడిగా ఏపీ రాజకీయాలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఏపీలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. చంద్రబాబు అరెస్ట్ తరువాత పొత్తులు లెక్కలు అధికారికం అయ్యాయి. జగన్ ఓటమి లక్ష్యంగా రెండు పార్టీలు ముందుకొచ్చాయి. ఇటు సీఎం జగన్ ఎన్నిక సమరశంఖం పూరించారు. వరుస కార్యక్రమాలు ప్రకటించారు. ఇటు చంద్రబాబు ఎప్పుడు బయటకు వస్తారనే ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ సమయంలోనే చంద్రబాబు రాజకీయ రికార్డులు చర్చకు వస్తున్నాయి. 2024 ఎన్నికల ఫలితాల పైన కొత్త అంచనాలు మొదలయ్యాయి చంద్రబాబుది సుదీర్ఘ రాజకీయ అనుభవం. వైశ్రాయ్ ఎపిసోడ్ తరువాత 1995లో సెప్టెంబర్ 1న చంద్రబాబు ఏపీ ఉమ్మడి రాష్ట్ర సీఎం అయ్యారు. కాంగ్రెస్ లో మంత్రిగా పని చేసి.. టీడీపీలో చేరిన నాటి నుంచి చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యే వరకు అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయి. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఎన్టీఆర్ ను వెన్నుపోటు పొడిచారనే ఆరోపణలు ఇప్పటికీ తప్పటం లేదు. 1983 లో టీడీపీ స్థాపించిన తరువాత 9 నెలలకే జరిగిన ఎన్నికల్లో 202 సీట్లు సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. తరువాత చోటు చేసుకున్న పరిణామాలతో 1985లో మధ్యంతర ఎన్నికలు జరిగాయి. ఎన్నికల్లోనూ టీడీపీ గెలిచింది. వరుసగా రెండు ఎన్నికల్లో టీడీపీని గెలిపించిన చరిత్ర ఎన్టీఆర్ సొంతం.





**అధికారానికి దూరంగా:** చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా జరిగిన ఎన్నికల్లో 1999 సెప్టెంబర్ లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ తిరిగి 181 సీట్లతో అధికారంలోకి వచ్చింది. చంద్రబాబు ముఖ్యమంత్రి పదవిలో ఉండగా గెలిచిన ఏకైక ఎన్నిక అది

(మిగతా 2లో)

## యువతలో క్రీడా స్ఫూర్తిని పెంచేందుకు సీఎం జగన్మోహన్ రెడ్డి చర్యలు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** యువతలో క్రీడా స్ఫూర్తిని పెంచేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి చెప్పారు. భారత క్రికెట్ జట్టులో వికెట్ కీపర్ గా అత్యంత ప్రతిభాపాటవాలు చూపిన కోన శ్రీకర్ భరత్ సన్మాన సభ శుక్రవారం

(మిగతా 2లో)

## ఈవీఎంలు, వివి ప్యాట్స్ ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈ నెల 16వ తేది నుండి నవంబర్ 20వ తేదీ వరకు ఈవీఎంలు, వివి ప్యాట్స్ ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఇందుకోసం పగడ్బంది ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి శుక్రవారం మధ్యాహ్నం ఈవీఎంలు, వివి ప్యాట్స్ ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ (ఎఫ్ఎల్సి)పై సన్నద్ధత, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా



(మిగతా 2లో)

## థీమ్ పార్కులను త్వరితగతిన పూర్తి చేయండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా చేపట్టిన పలు థీమ్ పార్కులను, ల్యాండ్ స్కేప్ గార్డెన్ పార్కులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన రెండవ జోన్ లో 6 వ వార్డు నందు షిప్ యార్డ్ లేఔట్ యోగ థీమ్ పార్క్ , బకన్నపాలెం లచ్చిరాజు లేఔట్ నందు స్పోర్ట్స్ థీమ్ పార్క్ , ఎం.ఎస్.ఆర్ లేఅవుట్ ఉజ్వల్ నగర్ నందు ల్యాండ్ స్కేపింగ్ గార్డెన్ పార్క్ లను,, కార్యనిర్వాహక ఇంజనీర్ శాంసన్ రాజు, రెండవ జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, డి.డి.హెచ్ దామోదర్, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు.

ఈ పరిశీలనలో ముందుగా కమిషనర్ మాట్లాడుతూ, యోగ థీమ్ పార్క్ లో పెద్ద చెట్లతో ప్లాంటేషన్ చేయాలని , దసరా నాటికి ఈ పార్క్ ని పూర్తి చేసి అందంగా తీర్చిదిద్ది ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఎస్. ఈ. శాంసన్ రాజును ఆదేశించారు. అనంతరం లచ్చిరాజు లేఅవుట్ స్పోర్ట్స్ థీమ్ పార్కులో బాస్కెట్ బాల్, వాలీబాల్ , కబాడీ, క్రికెట్ నెట్ ప్రాక్టీస్, హాఫ్ బాస్కెట్ బాల్, మల్టీ ప్లే గ్రౌండ్స్ కోర్టుల పనులను పరిశీలించి త్వరిత గతిన పూర్తి చేయాలని, ఎమ్మెస్సార్ లేఔట్ లో ఉజ్వల్ నగర్ నందు ల్యాండ్ స్కేపింగ్ గార్డెన్ పార్క్ ను అక్టోబర్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని

(మిగతా 2లో)

## అమేఠీ సాంసద్ ఖేల్ ప్రతియోగిత 2023 కార్యక్రమాన్ని ఉద్దేశించి మోదీ సందేశం

**విజయవాడ, (పీఐబీ):** అమేఠీ సాంసద్ ఖేల్ ప్రతియోగిత 2023 యొక్క ముగింపు కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న వీడియో సందేశం మాధ్యం ద్వారా ప్రసంగించారు.

సభికుల ను ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, 'అమేఠీ సాంసద్ ఖేల్ ప్రతియోగిత 2023' లో పాలుపంచు కొన్న వారితో జతపడడం అనేది ఒక ప్రత్యేకమైన అనుభూతి ని ఇస్తోందని పేర్కొన్నారు. భారతదేశాని కి చెందిన క్రీడాకారులు, క్రీడాకారిణులు ఏశియాన్ గేమ్స్ లో వంద పతకాల ను సాధించిన ఈ మాసం దేశం లో క్రీడల కు ఒక శుభప్రదమైన సందర్భం అని ప్రధాన మంత్రి చెప్తూ, అమేఠీ కి చెందిన ఎంతో మంది క్రీడాకారులు సైతం అమేఠీ సాంసద్ ఖేల్ ప్రతియోగిత లో పాలుపంచుకోవడం ద్వారా వారి లోని క్రీడా ప్రతిభ ను కళ్ళకు కట్టారన్నారు. ఈ పోటీ నుండి క్రీడాకారులు



సంపాదించిన ఆత్మవిశ్వాసాన్ని మరియు నవీన శక్తి ని గమనించవచ్చును, ఈ ఉత్సాహాన్ని నిలబెట్టుకోవడం తో పాటు మరిన్ని అత్యుత్తమమైన ఫలితాలను సాధించడం కోసం తయారు కావలసిన తరుణం వచ్చేసింది అని అయన అన్నారు. "గత 25 రోజుల లో మీరు గడించినటువంటి అనుభవం మీ క్రీడా రంగ జీవనం లో ఒక గొప్ప ఆస్తి గా ఉంటుంది" అని ప్రధాన మంత్రి అన్నారు. ఈ గొప్పదైన కార్యక్రమం లో పాఠశాల ప్రతినిధి గానో లేక కళాశాల ప్రతినిధి గానో లేక కోచ్ గానో, లేక గురువు గానో పాలుపంచుకోవడం ద్వారా యువ క్రీడాకారుల కు అండగా నిలబడి ప్రోత్సహించినటువంటి ప్రతి ఒక్క వ్యక్తి కి పేరు పేరున అభినందనల ను ప్రధాన మంత్రి వ్యక్తం చేశారు. ఒక లక్ష మంది కి పైగా క్రీడాకారులు ఇక్కడ గుమికూడడం అంటేనే అది పెద్ద విషయం అని ఆయన నొక్కి పలుకుతూ, ప్రత్యేకించి ఈ కార్యక్రమాన్ని ఇంతగా విజయవంతం చేసిన అమేఠీ పార్లమెంట్ సభ్యురాలు స్మృతి ఇరానీ గారి కి అభినందనల ను తెలిపారు.

"ఏ సమాజం అభివృద్ధి చెందాలన్నా కూడాను క్రీడల కు మరియు క్రీడాకారులకు వర్ధిల్లే అవకాశాలు దక్కడం అనేది చాలా ముఖ్యం" అని ప్రధాన మంత్రి

(మిగతా 2లో)

## ఏపీ పాఠశాలలకు రేపట్నుంచి దసరా సెలవులు



**అమరావతి:** తెలుగు రాష్ట్రాల్లో దసరా పండుగ సందడి ప్రారంభమైంది. ఈ క్రమంలో రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు స్కూళ్లు, కాలేజీలకు దసరా సెలవులు ప్రకటించాయి. ఈ రోజు తెలంగాణలో అన్ని విద్యాసంస్థలకు దసరా సెలవులు అమలులోకి వచ్చాయి. ఇటు ఆంధ్రప్రదేశ్‌లో నేటినుంచి (అక్టోబర్ 14) విద్యాసంస్థలకు దసరా సెలవులు ప్రారంభంకానున్నాయి. ఈ మేరకు రాష్ట్రంలోని పాఠశాలలకు శనివారం నుంచి దసరా సెలవులు ఇస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అక్టోబరు 14 నుంచి 24 వరకూ దసరా సెలవులను ఖరారు చేస్తూ అన్ని విద్యాసంస్థలకు ఆదేశాలు ఇచ్చింది. దసరా సెలవుల అనంతరం తిరిగి అక్టోబరు 25న అన్ని పాఠశాలలు తెరుచుకుంటాయని పాఠశాల విద్యాశాఖ

(మిగతా 2లో)

## చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై విచారణ మంగళవారానికి వాయిదా

**ఢిల్లీ:** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెదేపా అధినేత చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో వాదనలు శుక్రవారం వాడీవేడిగా కొనసాగాయి. ఈ కేసులో సెక్షన్ 17ఏ వర్తిస్తుందని చంద్రబాబు తరఫు న్యాయవాది వాదించగా.. ఆ సెక్షన్ వర్తించదని సీఐడీ తరఫు న్యాయవాది వాదించారు. ఇరువైపులా సుదీర్ఘ వాదనలు విన్న జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేలా ఎం.త్రివేది ధర్మాసనం తదుపరి విచారణను ఈనెల 17 (మంగళవారం) మధ్యాహ్నం 2గంటలకు వాయిదా వేసింది. చంద్రబాబు తరఫు న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపిస్తూ స్కిల్ కేసు విచారణకు ఫైబర్‌నెట్ కేసుతో సంబంధం ఉందన్నారు. మరో కేసులో చంద్రబాబును 16న ప్రవేశపెట్టేందుకు వారెంట్ తీసుకున్నారని కోర్టు దృష్టికి తెచ్చారు. కేసులపై కేసులు పెట్టి తమను సర్కస్ ఆడిస్తున్నారని వెల్లడించారు. ఇక్కడ కూడా 17ఏను ఛాలెంజ్ చేస్తున్నారా? అని లూథ్రాను జస్టిస్ త్రివేది ప్రశ్నించగా.. అవును 17ఏ ప్రతిచోటా వర్తిస్తుందని లూథ్రా తెలిపారు.

సీఐడీ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపిస్తూ.. చట్టాన్ని రద్దు చేసినా, వెనక్కి తీసుకున్నప్పటికీ నేరం జరిగినప్పుడు ఉన్న చట్టమే వర్తిస్తుందన్నారు. కొత్త చట్టం అమలులోకి రాకముందే నేరం జరిగింది కాబట్టి సవరణ చట్టం ఈ కేసుకు వర్తించదన్నారు. "అసలు ఎంక్వయిరీ విషయంలోనే నిరోధం ఉన్నప్పుడు కేసులు ఎలా ఫైల్ చేస్తారు? ఎంక్వయిరీ లేదా ఎంక్వరీ మీద నిరోధం ఉన్నప్పుడు పోలీసు అధికారి కేసు పెట్టాలని ఎలా నిర్ణయిస్తారు? పోలీసు అధికారికి కేసు నమోదు చేసే అధికారం లేనప్పుడు ఎలా కేసు నమోదు చేస్తారు?" అని జస్టిస్ బోస్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా సీఐడీ తరఫు న్యాయవాది రోహత్గీ



స్పందిస్తూ.. ఎఫ్ఐఆర్ రద్దు చేయాలన్న అంశంపై ఎంసీ గుప్తా కేసును ప్రస్తావించారు. చట్టం అమలులో ఉన్నప్పుడు జరిగిన నేరాలకు అదే చట్టం వర్తిస్తుందని వాదించారు.

"అధికార విధులు నిర్వర్తించడమంటే అవినీతికి పాల్పడటం కాదు కదా? అధికార విధుల నిర్వహణ ముసుగులో అవినీతికి పాల్పడే పరిస్థితి ఉండ కూడదు" అని రోహత్గీ వాదించారు. చట్ట సవరణ తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.. కేసు పాతదే అంటారు అంతేనా? అని ఈ సందర్భంగా జస్టిస్ త్రివేది వ్యాఖ్యానించారు. చట్టసవరణ ముందు కేసు కాబట్టే 17ఏ వర్తించదని నా వాదన అని రోహత్గీ తెలిపారు. "17ఏ అనేది పుట్టకముందే నేరం జరిగింది కాబట్టి ఈకేసుకు చట్టసవరణ వర్తించదని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. 2018 జులైలో చట్ట సవరణ జరిగింది.. 2014, 2015

(మిగతా 2లో)

# పురందేశ్వరి, పవన్ కళ్యాణ్ ఎన్.ఆర్.ఏ లే : అమర్నాథ్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందీశ్వరి, పవన్ కళ్యాణ్, ఈనాడు రామోజీరావు, ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ, టీవీ5 యాజమాన్యాలు నాన్ రెసిడెంట్ ఆంధ్ర ప్రదేశ్ ( ఎన్.ఆర్.ఏలు) అని, వీరంతా పక్క రాష్ట్రాల్లో ఉంటూ, ఈ రాష్ట్రంపై అనుక్షణం విషం చిమ్ముతున్నారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. శుక్రవారం స్థానిక సర్క్యూట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖను పరిపాలన రాజధానిగా చేసే క్రమంలో ముఖ్యమంత్రితో సహా, పలువురు అధికారులకు అవసరమైన నివాసగృహాలు సమకూర్చేందుకు ప్రభుత్వం కమిటీని నియమించిందని అప్పటినుంచి కొన్ని పత్రికలు, చంద్రబాబు నాయుడు మీడియా ఛానల్స్ ఉత్తరాంధ్ర పై విషం చిమ్ముతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవి ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఆయన అన్నారు. ఈనాడు పుట్టింది విశాఖలోని. వ్యాపార కార్యకలాపాలను విస్తరించింది ఈ ప్రాంతంలోనే. తల్లిపాలు తాగి రొమ్ము గుద్దే విధంగా రామోజీరావు వ్యవహరిస్తున్నారని, అమరావతిలో ఆయన పెట్టిన పెట్టుబడులు ఎక్కడ దెబ్బ తింటాయో అన్న బాధతో ఈ ప్రాంతాన్ని అన్ని రకాలుగా దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తున్నారని అమర్నాథ్ అన్నారు. అధికార వికేంద్రీకరణతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని జగన్ భావిస్తుంటే, రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసే విధంగా వీరు వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం ఈ రాష్ట్రంలో లోకల్ , నాన్ లోకల్ మధ్య యుద్ధం జరుగుతోందని అమర్నాథ్ తెలియచెప్పారు.

జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత గడచిన నాలుగున్నర సంవత్సరాలలో చంద్రబాబు నాయుడు ఎప్పుడైనా ఈ రాష్ట్రంలో ఉన్నాడా? ప్రతిపక్ష నాయకునిగా ఈ రాష్ట్రంలో ఉండాల్సిన బాధ్యత ఆయనకు లేదా? అని అమర్నాథ్ ప్రశ్నించారు. పోనీ 2014లో ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా ఆంధ్రప్రదేశ్లో లేడని 300 కోట్ల రూపాయలతో జూబ్లీహిల్స్ లో నిర్మించిన ప్యాలెస్ లోనే కాలం గడిపాడని మంత్రి అమర్నాథ్ విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ కి చెందిన వాడే అయితే కనీసం కుప్పంలోనైనా ఆయన ఇల్లు కట్టుకునేవాడు కదా? దీన్నిబట్టి ఆయన నాన్ రెసిడెంట్ ఆంధ్రప్రదేశ్ (ఎన్ఆర్ఏ) అని చెప్పడానికి ఇంకేం కావాలని మంత్రి అమర్నాథ్ ప్రశ్నించారు.

నాలుగు సంవత్సరాల నుంచి పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్లో ఉంటున్నాడా? చంద్రబాబు నాయుడుకి అవసరం వచ్చినప్పుడు ఏపీకి వస్తున్నాడు. ఆయనకు రాజకీయంగా ఉపయోగపడేందుకు అప్పుడప్పుడు చుట్టపు చూపుగా ఏపీకి వచ్చి తిరిగి వెళ్ళిపోతున్నాడు. గాజువాక నుంచి పోటీ చేసినప్పుడు తాను గెలిచినా ఓడినా గాజువాక ప్రజలతో ఉంటానని చెప్పిన పవన్ కళ్యాణ్, ఓడిపోయాక ఎన్నిసార్లు గాజువాక వచ్చాడని అమర్నాథ్ ప్రశ్నల వర్షం కురిపించారు. పురందేశ్వరి ఈ ప్రాంతం నుంచి అనేక రాజకీయ పదవులు అనుభవించి, ఈ ప్రాంతంలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమం చేయకపోయినా, కనీసం ఇక్కడ ఇక్కడ ఉండడానికి కూడా ఇష్టపడలేదని ఆయన అన్నారు. రామోజీరావుకు ఈ ప్రాంతంతో సంబంధాలు లేవు. రాధాకృష్ణ ఈ ప్రాంతానికి చెందిన వ్యక్తి కాదు. ఒకప్పుడు సాధారణ సాధారణ జీవనం సాగించే వీరు కోట్లకు పడగలెత్తి ఏపీని దోచుకునేందుకు కుయుక్తులు పన్నుతున్నారని ఆయన అన్నారు. అధికారాన్ని కూడా దోచుకుని, పంచుకోవడానికి వీరంతా రాజకీయ విన్యాసాలు చేస్తున్నారని అమర్నాథ్ విమర్శించారు.

2019 ఎన్నికలలో విజయం సాధించినప్పటి నుంచి ఈ రాష్ట్రంలో 87% కుటుంబాలకు మేలు చేసింది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమేనని ఆయన అన్నారు. ఈ సోకాల్డ్ నాయకులు ప్రతిపక్ష నాయకులు అధికారంలో లేకపోతే భూమి బద్దలై పోతుందన్నట్టు ప్రచారం చేసుకుంటున్నారు. కానీ ప్రజలు వీరి లీలలను ఎప్పటికప్పుడు గమనిస్తూనే ఉన్నారని, వాస్తవాలు తెలుసుకుంటున్నారని అమర్నాథ్ చెప్పారు. తెలుగుదేశం పార్టీకి చెందిన గంటా శ్రీనివాసరావు, పయ్యావుల కేశవ్ తదితరులు పెద్ద ఎత్తున భూ దందాలకు పాల్పడితే అవి ఈ పచ్చ మీడియాకి కనిపించలేదా? అయితే ఇప్పుడు మాత్రం ఏపీలో ఏదో జరిగిపోతోం దంటూ విష ప్రచారం చేస్తున్నాయని అమర్నాథ్ అన్నారు. గీతం యూనివర్సిటీలో 40 ఎకరాలు కబ్జా జరిగితే, ఆ విషయాన్ని ఎందుకు ఈ పత్రికలు, మీడియాలో బాహ్య ప్రపంచానికి తెలియచెప్ప లేదని, స్టేట్ గెస్ట్ హౌస్ కడుతుంటే దానిపై అభాండాలు వేస్తున్నారని ఆయన అన్నారు. జగన్మోహన్ రెడ్డి స్టేట్ గురించి ఆలోచిస్తూ ఉంటే, ప్రతిపక్షాలు రియల్ ఎస్టేట్ గురించి ఆలోచిస్తున్నాయని ఆయన ఎద్దేవా చేశారు. వీరికి అధికారం ఇస్తే, స్కాములు చేశారు తప్ప, అభివృద్ధి గురించి ఏమాత్రం ఆలోచించలేదని ఆయన అన్నారు.

ఇక చంద్రబాబు గురించి మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ, ఆయనను ఇంట్లో కన్నా జైల్లోనే పదిలంగా చూసుకుంటున్నారని అన్నారు. జైల్లోకి వెళ్లే ముందు చంద్రబాబు నాయుడు 66 కేజీలు బరువు ఉంటే, ఇప్పుడు 67 కేజీలకు పెరిగారని అమర్నాథ్ పేర్కొన్నారు. చంద్రబాబుకు స్కిన్ ఎలర్జీ ఉందంటూ ఆయన కుటుంబ సభ్యులు ఎక్కడలేని ఆందోళన చేస్తున్నారని, ఆయనకి మొట్టమొదటి నుంచి స్కిన్ ఎలర్జీ ఉందని అమర్నాథ్ చెప్పారు. చంద్రబాబుకు ప్రాణహాని ఉందని చేస్తున్న ప్రచారం నిజం కాదని అమర్నాథ్ స్పష్టం చేశారు. ఆ మాటకు వస్తే ఆయన కుటుంబ సభ్యులపైనే తమకు అనుమానం ఉందని, అందువలన ఇంటి నుంచి చంద్రబాబు నాయుడుకి పంపించే ఆహారం ముందుగా లోకేష్ తిని ఆ తర్వాత చంద్రబాబునాయుడుకి పంపిస్తే బాగుంటుం దన్నది తన వ్యక్తిగత అభిప్రాయమని అమర్నాథ్ చెప్పారు. శారీరక రుగ్మతలతో ఉన్నవారు తప్పు చేయకుండా ఇంట్లో ఉంటేనే మంచిదని అమర్నాథ్ సలహా ఇచ్చారు.

శనివారం 14-10-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్షరుతువు
భాద్రపద మాసం

పంచాంగం

**తిథి : అమావాస్యరా. 10.20**

**నక్షత్రం : హస్త సా. 4.36**

**వర్జ్యం :రా.01.15ల 02.57**

## అనకాపల్లి ఎంపీపీ కార్యాలయంలో నా భూమి- నా దేశం.



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానికమండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నా భూమి- నా దేశం కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి మండలంలో గల 32 గ్రామాల నుండి సేకరించిన మట్టినీ బియ్యాన్ని కలిపి ఒకే పాత్రలో వేశారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు ఈ పాత్రని కేంద్రానికి పంపించే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు ,వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు త్వరగా బయటికి రావాలి ...చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ త్వరగా జైలు నుంచి బెయిల్ వచ్చి విడుదల కావాలని కోరుతూ మండలంలోని చిన్న తీ నార్ల గ్రామంలో శుక్రవారం ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సుప్రీంకోర్టులో వేసిన క్వాష్ పిటిషన్ని పరిగణలో తీసుకుని చంద్రబాబు మీద పెట్టిన అక్రమ కేసును కొట్టివేయాలని దేవదేవునికి ప్రార్థన చేశారు. చంద్రబాబు నాయుడు అప్పటి ఉమ్మడి రాష్ట్రాన్ని ఇప్పటి కొత్త రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారని అభివృద్ధిలో కానీ సంక్షేమ పథకాల్లో కానీ చంద్రబాబు నాయుడు కు ఎవరు సాటి రారని హుదూద్ తుఫాన్ లో ఆయన చేసిన సేవ ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. చంద్రబాబు నాయుడు అంటే రాబోయే కాలానికి అనుగుణంగా ఆలోచన చేసే మహా నాయకుడని కొప్పిశెట్టిబుజ్జి అన్నారు. తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు కురందాసు నూకరాజు మాట్లాడుతూ అన్యాయంగా చంద్రబాబు నాయుడు మీద కేసులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలందరికీ ఇది అన్యాయమని తెలుసునని మీ అందరి ప్రార్థన వల్ల చంద్రబాబు నాయుడు బయటికి వస్తారని అభిప్రాయపడ్డారు.. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, పార్టీ నాయకులు వైబోయిన రమణ, ఆకేటి శాంతి, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు గరికన నూకరాజు, చర్చి ప్రధాన పాస్టర్ పీక్కి గంగరాజు, వాసపల్లి సత్యమ్, దేవుడు, కొర్లయ్య ,బాబురావు. శివాజీ, ఎంపిటిసి కొంద్ర కనకరావు తదితరులు పాల్గొన్నారు.

# (మొదటి పేజీ తరువాయిలు)

## 2024 ఎన్నికల్లో ప్రజాతీర్పు ఎటువైపో ?

మాత్రమే. 2004లో ముందస్తు ఎన్నికలకు వెళ్లిన చంద్రబాబు పరాజయం పాలయ్యారు. వైఎస్సార్ సీఎం అయ్యారు. చంద్రబాబు ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు. 2009 ఎన్నికల్లో మహా కూటమితో నాడు వైఎస్సార్ ను ఓడించే ప్రయత్నం చేసారు. కానీ, వైఎస్సార్ సింగిల్గా పోటీ చేసి కాంగ్రెస్ను తిరిగి అధికారంలోకి తెచ్చారు. ఇలా వరుసగా పదేళ్ల పాటు చంద్రబాబు అధికారానికి దూరమయ్యారు. పదేళ్ల తరువాత రాష్ట్ర విభజన తరువాతి పరిస్థితుల్లో బీజేపీ, జనసేనతో కలిసి చంద్రబాబు విభజించిన ఏపీ సీఎం అయ్యారు. 2019 వరకు పదవిలో కొనసాగారు. ఆ 'ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసిన టీడీపీ పరాజయం పాలైంది. 151 సీట్లతో జగన్ అధికారంలోకి వచ్చారు.

**హిస్టరీ రిపీట్ అయ్యేనా**: చంద్రబాబు 2004 నుంచి 2014 వరకు అధికారానికి దూరంగా ఉన్నారు. ఇప్పుడు 2019 నుంచి దూరంగా ఉండాల్సి వచ్చింది. 2024లో తిరిగి అధికారం కోసం ప్రయత్నిస్తున్నారు. కానీ, సర్వే నివేదికలు ఇప్పటి వరకు వస్తున్నవి వైసీసీకి అనుకూలంగా ఉంటున్నాయి. జగన్ ను ఓడించాలంటే పవన్ తో పొత్తు తప్పనిసరి అయింది. బీజేపీ నిర్ణయం పైన స్పష్టత లేదు. ఇప్పుడు ఊహించని విధంగా చంద్రబాబు కేసుల్లో చిక్కుకొని రిమాండ్ లో ఉన్నారు. సంక్షేమం తనకు అధికారం నిలబెడుతుందనే నమ్మకంతో జగన్ ఉన్నారు. పవన్ కు మాస్ ఫాలోయింగ్ ఉన్నా.. ఎలక్షనీరింగ్ లో అనుభవం లేదు. జగన్ సోషల్ ఇంజనీరింగ్ సామర్థ్యం ఏంటో 2019 ఎన్నికల్లో చాటారు. ప్రస్తుత పరిణామాలు.. పదేళ్లు అధికారానికి దూరంగా ఉండటం పరిపాటిగా మారిన సమయంలో.. 2024 ఎన్నికల్లోనూ టీడీపీకి పరాజయం తప్పదా అనే చర్చ మొదలైంది. దీంతో, తాజా పరిణామాలు.. సర్వేలు... సమీకరణాలు వైసీపీకి అనుకూలంగా మొదలయ్యాయి. మారుతున్నాయనే విశ్లేషణలు.

## యువతలో క్రీడా స్ఫూర్తిని పెంచేందుకు సీఎం జగన్మోహన్ రెడ్డి చర్యలు

విశాఖ నగరంలోని ఒక హెూటల్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సుబ్బారెడ్డి మాట్లాడుతూ భరత్ క్రీడా స్ఫూర్తిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అలాగే యువ క్రీడాకారుడిని భారత జట్టుకు అందించిన భరత్ తల్లిదండ్రులను ఆయన అభినందించారు. రాష్ట్రంలో క్రీడాస్ఫూర్తిని పెంచేందుకు త్వరలోనే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టనున్నామని ఆయన తెలియజేశారు.

## ఈవీఎంలు, వివి ప్యాట్స్ ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి

రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ మరియు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ఈ కార్యక్రమం ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు జరుగుతుందని, 24 టేబుల్స్ ఏర్పాటు చేస్తారని ,ఆయా టేబుల్లో డిటి, పంచాయతీ కార్యదర్శి, కంప్యూటర్ ఆపరేటర్ ఉండాలని తెలిపారు . బెల్ కంపెనీ నుంచి 12 మంది ఇంజనీర్లు కూడా రానున్నారని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల జిల్లా అధ్యక్షులు నుంచి ఫోటోలతో ఆథరైజేషన్ లెటర్ తీసుకురావాలని, వారికి మాత్రమే ఫస్ట్ లెవెల్ చెకింగ్ కి ప్రవేశం ఉంటుందని, ఈ విషయం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు తెలియజేయాలన్నారు. ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకోసం త్వరగా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశించారు.

వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ డా.ఏ మల్లికార్జున, డిఆర్ఓ కె.మోహన్ రావు, డిసిఓ టి.ప్రవీణ, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ పాల్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## థీమ్ పార్కులను త్వరితగతిన పూర్తి చేయండి

అధికారులను ఆదేశించారు. అనంతరం యోగ థీమ్ పార్క్ ను వాల్ చంద్ నగర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, స్పోర్ట్ థీమ్ పార్క్ ను బక్కన్న పాలెం క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు పార్కులు సిద్ధమైన అనంతరం సొంతంగా పార్కుని పరిశుభ్రంతో నిత్యం నిర్వహిస్తామని వారికి ఆ బాధ్యతలను ఇవ్వవలసిందిగా కమిషనర్ ను కోరగా, కమిషనర్ స్పందిస్తూ, ఈ థీమ్ పార్కులను మీ కాలనీ ప్రజల కోసమే అందుబాటులోకి తీసుకోస్తున్నామని వాటిని పరిశుభ్రంగా కాలనీ వాసులు తీర్చిదిద్దుకున్నట్లయితే ,పార్కులు సిద్ధమైన అనంతరం తప్పకుండా అప్పగిస్తామని కమిషనర్ ఆయా కాలనీ ప్రతినిధులకు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, ఎస్.ఈ .శాంసన్ రాజు,డి.డి.హెచ్ ఎమ్.దామోదర రావు ఈ.ఈ శాంతి రాజు, ఏ.సి.పి.శర్మ, అసిస్టెంట్ ఇంజనీర్లు సురేష్ ,శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## అమేఠీ సాంసద్ ఖేల్ ప్రతియోగిత 2023 కార్యక్రమాన్ని ఉద్దేశించి మోదీ సందేశం

అన్నారు. యువత లో వ్యక్తిత్వ వికాసం అనేది క్రీడల మాధ్యం ద్వారా సహజంగానే సంభవిస్తుంది అని ఆయన స్పష్టం చేశారు. లక్ష్యాన్ని సాధించడం కోసం వారు ఎంతగానో శ్రమిస్తారు, ఓటమి ఎదురైన తరువాత కూడా ప్రయత్నాలు మానరు, జట్టు లో చేరి ముందంజ వేస్తూ ఉంటారని ఆయన అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం లో వందల కొద్దీ ఎంపీ లు వారి వారి నియోజక వర్గాల లో ఆటల పోటీల ను నిర్వహించడం ద్వారా సమాజాభివృద్ధి కి ఒక క్రొత్త బాట ను పరచారు, దీని తాలూకు ఫలితాలు రాబోయే సంవత్సరాల లో స్పష్టం గా కనిపిస్తాయి అని శ్రీ నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. అమేఠీ లోని యువ క్రీడాకారులు రాబోయే సంత్సరాల లో జాతీయ స్థాయి లో, ఇంకా అంతర్జాతీయ స్థాయి లో పతకాల ను తప్పక గెలుచుకొంటారు, మరి ఈ తరహా పోటీల తో వారికి లభించిన అనభవం వారికి ఎంతగానో ఉపయోగపడుతుందన్న విశ్వాసాన్ని ప్రధాన మంత్రి వ్యక్తం చేశారు.

"క్రీడాకారులు మైదానం లోకి అడుగు పెట్టినప్పుడు వారికి ఒకే ఒక లక్ష్యం ఉంటుంది, అది ఏమిటి అంటే వారు స్వయం గాను మరియు జట్టు గాను విజేత గా నిలవాలి అనేదే" అని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. ప్రస్తుతం క్రీడాకారుల మాదిరి గానే దేశాన్ని అగ్రస్థానం లో నిలపాలి అనే ఆలోచన ను యావత్తు దేశం చేస్తోంది అని ఆయన అన్నారు. శ్రీ నరేంద్ర మోదీ క్రీడాకారుల ను గురించి ప్రస్తావిస్తూ, వారు దేశం కోసం ప్రతిదీ పణం గా పెట్టి ఆడుతారు అని, మరి ఈ కాలం లో దేశం కూడా ఒక పెద్దదైన లక్ష్యాన్ని అనుసరిస్తోంది అని ఆయన అన్నారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశం గా మలచడం లో దేశం లోని ప్రతి జిల్లా లో ప్రతి ఒక్క పౌరుని కి/ ప్రతి ఒక్క పౌరురాలి కి పాత్ర ఉందని ఆయన స్పష్టం చేశారు. దీని కోసం ప్రతి రంగం 'ఒకే భావన, ఒకే లక్ష్యం మరి ఒకే సంకల్పం' తో ముందుకు సాగిపోవలసి ఉంటుంది అని ప్రధాన మంత్రి అన్నారు. టిఒపిఎస్, ఇంకా ఖేలో ఇండియా గేమ్స్ వంటి పథకాల ను యువత కోసం ప్రవేశపెట్టడమైంది అని ఆయన ప్రస్తావించారు. టిఒపిఎస్ పథకం లో బాగం గా దేశం లో, విదేశాల లో వందల కొద్దీ క్రీడాకారుల కు శిక్షణ ను ఇవ్వడం జరుగుతోంది అని ఆయన తెలిపారు. దీనితో పాటు గా క్రీడాకారుల కు కోట్ల కొద్దీ రూపాయల విలువైన సహాయాన్ని ఇవ్వడం జరుగుతోంది అని ఆయన వివరించారు. ఖేలో ఇండియా గేమ్స్ లో భాగం గా మూడు వేల మంది కి పైగా క్రీడాకారుల కు ఒక్కో నెల 50,000 రూపాయల వంతు న సహాయాన్ని అందజేయడం జరుగుతోంది అని ఆయన వెల్లడించారు. దీని ద్వారా క్రీడాకారుల కు శిక్షణ, ఆహారం, కోచింగ్, ఆవశ్యక క్రీడా సామగ్రి, అవసరమైన ఉపకరణాలు వంటి తదితర అవసరాల ను నెరవేర్చుకోవచ్చును అని ఆయన అన్నారు.

మార్పునకు లోనవుతున్న ప్రస్తుత భారతదేశం లో చిన్న పట్టణాల కు చెందిన ప్రతిభావంతులు ముందుకు వచ్చేందుకు అవకాశాన్ని అందుకొంటున్నారు అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. భారతదేశాన్ని ఒక స్టార్ట్-అప్ హబ్ గా తీర్చిదిద్దడం లో చిన్న పట్టణాల పాత్ర ఎంతో ఉంది అని ఆయన ప్రముఖం గా ప్రకటించారు. ప్రస్తుత ప్రపంచం లో ప్రఖ్యాతి ని పొందిన ఎంతో మంది క్రీడాకారులు చిన్న పట్టణాల నుండి ఎదిగిన వారే అని ప్రధాన మంత్రి అన్నారు. యువజనులు ముందడుగు వేసేందుకు, వారి నైపుణ్యాన్ని చాటేందుకు ప్రభుత్వం అనుసరిస్తున్నటువంటి పారదర్శకమైన వైఖరి తాలూకు ఖ్యాతి ఇది అని ఆయన అన్నారు. ఏషియన్ గేమ్స్ లో పతకాల ను గెలిచిన చాలా మంది క్రీడాకారులు చిన్న నగరాల కు చెందిన వారే అని ఆయన ఉదాహరించారు. వారి లోని ప్రతిభ ను ప్రభుత్వం గౌరవించి, వారి కి సమకూర్చిన అన్ని విధాలైన సదుపాయాల ను తాలూకు ఫలితమే ఇది అని ఆయన అన్నారు. "ఈ క్రీడాకారులు ఫలితాల ను అందించారు" అని ప్రధాన మంత్రి అన్నారు. ఉత్తర్ ప్రదేశ్ కు చెందిన అన్ను రాణి, పారుల్ చౌధరి, సుధా సింహ్ ల ఆటతీరు ను ఆయన ప్రత్యేకం గా ప్రస్తావించారు. సాంసద్ ఖేల్ ప్రతియోగిత అనేది ఆ కోవ కు చెందిన ప్రతిభావంతులైన వ్యక్తుల ను వెలికితీసి వారి లోని నైపుణ్యాల ను దేశాని కి ఉపయోగపడేటట్లుగా సానబెట్టడం కోసం ఉద్దేశించిన ఒక గొప్ప మాధ్యం గా ఉంది అని ప్రధాన మంత్రి నొక్కి పలికారు.

క్రీడాకారుల అందరి కఠోర శ్రమ రాబోయే కాలాల్లో ఫలితాల ను ఇవ్వడం మొదలు పెడుతుంది, ఎందరో క్రీడాకారులు దేశం యొక్క మరియు ని మువ్వన్నెల జెండా యొక్క ఖ్యాతి ని ఇనుమడింపచేస్తారన్న విశ్వాసాన్ని ప్రధాన మంత్రి వ్యక్తం చేస్తూ తన ప్రసంగాన్ని ముగించారు.

## ఏపీ పాఠశాలలకు రేపట్నుంచి దసరా సెలవులు

ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. మొత్తం 11 రోజుల పాటు స్కూళ్లు, కాలేజీలకు దసరా సెలవులు ఉంటాయని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో పేర్కొంది.

**తెలంగాణలో ఎన్ని రోజులు దసరా సెలవులు వచ్చాయంటే..**

అటు తెలంగాణ ప్రభుత్వం అన్ని విద్యా సంస్థలకు మొత్తం 12 రోజులు దసరా సెలవులు ప్రకటించింది. బతుకమ్మ, దసరా పండుగలకు కలిపి ఒకేసారి రాష్ట్ర విద్యాశాఖ సెలవులు ప్రకటించింది. తొలుత అక్టోబర్ 13వ తేదీ నుంచి 23వ తేదీ వరకు దసరా సెలవులు ఇస్తున్నట్లు ప్రకటించింది. అయితే దసరా సెలవు తేదీలో మార్పులు చేస్తూ తాజాగా తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దసరా సెలవు దినాన్ని అక్టోబర్ 23వ తేదీకి మారుస్తూ ప్రకటనలో తెల్పింది. అలాగే దసరా సెలవు దినాల్లో మరో రోజు పొడిగిస్తున్నట్లు కూడా ఉత్తర్వుల్లో పేర్కొంది. దీంతో అక్టోబరు 24వ తేదీని కూడా సెలవుదినంగా తెలంగాణ విద్యాశాఖ ప్రకటించింది. ఈ ఏడాదికి సంబంధించి తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన సెలవుల జాబితాలో అక్టోబరు 24వ తేదీని 'దసరా సెలవు' దినంగా ప్రకటించడంతో మొత్తం సెలవుల సంఖ్య 13కి చేరింది. ఇక ఉస్మానియా యూనివర్సిటీకి అక్టోబర్ 14వ తేదీ నుంచి 24వ తేదీ వరకు దసరా సెలవులు ప్రకటించగా.. 25వ తేదీన యూనివర్సిటీతో పాటు అనుబంధ కాలేజీల్లో తరగతులు పునఃప్రారంభమవుతాయని ఓయూ రిజిస్ట్రార్ ఓ ప్రకటనలో తెలిపారు. వర్సిటీకి 11 రోజుల పాటు దసరా సెలవులు ఇవ్వడంపై విద్యార్థులతో పాటు పలువురు ప్రొఫెసర్లు అసహనం వ్యక్తం చేశారు.

**తెలంగాణ ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు అక్టోబర్ 16 నుంచి ..**

ఈ విద్యాసంవత్సరానికి సంబంధించి తెలంగాణ సార్వత్రిక ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు అక్టోబరు 16 నుంచి 26 వరకు జరగనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి కె రాము ఓ ప్రకటనలో తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తమ స్టడీసెంటర్లో హాల్ టికెట్లు పొందవల్సిందిగా ఆయన పేర్కొన్నారు. లేదంటే అధికారిక వెబ్సైట్ నుంచి కూడా హాల్టికెట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చని ఆయన తెలిపారు. పరీక్షలు ఆయా తేదీల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సంబంధిత పరీక్ష కేంద్రాల్లో జరుగుతాయని ఆయన వివరించారు.

## చంద్రబాబు క్వాష్ పిటిషన్పై విచారణ మంగళవారానికి వాయిదా

కేసులకు బెనిఫిట్ డౌట్ కింద పరిగణించలేము కదా?. 17ఏ అన్నది అవినీతికి రక్షణ కాకూడదు. అవినీతి పరులను రక్షించేందుకు 17ఏ చట్టసవరణ పరికరం కాకూడదు. సెక్షన్ 19 మాదిరిగా 17ఏ సంపూర్ణంగా కేసు నమోదుకు నిరోధం కల్పించలేదు. ఈ చట్టం వచ్చింది భవిష్యత్లో నిజాయతీ పరులైన అధికారులకు ఇబ్బంది తలెత్తకుండా ఉండటం కోసమే" అని రోహత్గీ వాదించారు.

**అజ్ఞాత వేగు సమాచారం ఆధారంగా కేసు విచారణ: రోహత్గీ**

"పోలీసు కేసు పెట్టగానే వెంటనే హైకోర్టుకు వెళ్లారు.. ఆ వెంటనే సుప్రీంకోర్టుకు వచ్చారు. కనీసం పోలీసు అధికారులకు విచారణ జరిపే అవకాశం దొరకని పరిస్థితి ఏర్పడింది. వరుసగా కోర్టు తర్వాత మరో కోర్టుకు రావడం మూలంగా పోలీసు విచారణకు విఘాతం కలుగుతోంది. కనీసం పోలీసులు విచారణ చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలి కదా" అని రోహత్గీ అన్నారు. ఈ దశలో జస్టిస్ బోస్ స్పందిస్తూ.. పిటిషనర్ నా ప్రమేయం లేదంటున్నారు, ఎస్ఎల్పీ మీద మీరేమంటారని ప్రశ్నించారు. నేరమే చేయనప్పుడు ఎస్ఎల్పీ ఎందుకు వేశారని రోహత్గీ వాదించారు. "అధికార విధుల నిర్వహణలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నాను అని పిటిషనర్ అన్నప్పుడు 17ఏ వర్తిస్తుంది. కానీ, నిర్ణయంలో తన ప్రమేయం లేనప్పుడు 17ఏ ఎలా వర్తిస్తుంది? 2018 మే 14, జూన్ 6 తేదీల్లో ఉన్న పత్రాలను హైకోర్టు ముందుంచాం. ఈ

# విశాఖ సమాచారమ్

శుక్రవారం 13-10-2023


## కనక దుర్గ గుడి లో.పోలీసు ఆచారం

విజయవాడలో జరిగే దసరా ఉత్సవాల్లో అత్యంత ప్రసిద్ధి పొందిన ఆచారాల్లో పోలీసుల ఆచారం ఒకటి. విజయవాడలో ఇంద్రకీలాద్రి ఉన్న పాతబస్తీ అధికారికంగా వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది. ఈ పోలీస్ స్టేషన్‌కు ఇంద్రకీలాద్రికి వందల సంవత్సరాలుగా అనుబంధం కొనసాగుతోంది. ఇక్కడి పోలీసులు దుర్గమ్మను తమ ఆడపడచుగా, స్టేషన్ ప్రాంతంలో ఉన్న రావిచెట్టు, అక్కడి ప్రాంతాన్ని అమ్మ పుట్టినిల్లుగా భావిస్తారు. అంతేకాదు... రావిచెట్టును అమ్మవారి స్వరూపంగా భావించి, ఆ చెట్టుకు పోలీసులే స్వయంగా నిత్యపూజ చేస్తారు.

ఇంద్రకీలాద్రిపై జరిగే దసరా ఉత్సవాల్లో ఈ పోలీస్ స్టేషన్ అధికారులు అమ్మకు పుట్టింటివారి పాత్ర పోషిస్తారు. కొండమీద దసరా ఉత్సవాలు ప్రారంభమయ్యే ముందురోజే పోలీస్ స్టేషన్‌లో ఉత్సవాలు మొదలవుతాయి. ఇక్కడి రావిచెట్టు ప్రాంతాన్ని సర్వాంగసుందరంగా అలంకరించి, అమ్మకు పూజలు చేస్తారు. ఇక్కడ ఉన్న అమ్మవారి మూర్తిని కొండ మీదకు తీసుకువెళ్తారు. తమ ఆడపడచుకు పసుపు కుంకుమలు, పట్టుచీర, సారె తీసుకువస్తారు. వీరు తీసుకువచ్చిన పట్టుచీర అలంకరించిన తర్వాతనే కొండపై ఉత్సవాలు మొదలవుతాయి.

ఉత్సవాల్లో అమ్మకు కట్టే తొలి పట్టుచీర పోలీసులు ఇచ్చిందే కావటం విశేషం. ఎంతటి గొప్పవారు ఇచ్చిన చీరనైనా, పోలీసులు ఇచ్చిన చీరను అమ్మవారికి అలంకరించిన తర్వాతనే అలంకరిస్తారు. ఉత్సవాల్లో జరిగే రథోత్సవంలో కూడా పోలీసుల పాత్రే ఎక్కువగా ఉంటుంది. అమ్మవారి రథాన్ని స్థానిక పోలీసు అధికారులే స్వయంగా లాగుతారు. ఉత్సవమూర్తులను కూడా కొండ మీద నుంచి పోలీసు వారే కిందకు తీసుకువస్తారు. తరతరాలుగా ఇందులో ఎటువంటి మార్పూ లేదు.

దసరా చివరి రోజున కృష్ణానదిలో నిర్వహించే తెప్పోత్సవంలో పోలీసు అధికారులే ముఖ్యపాత్ర పోషిస్తారు. ఊరేగింపు అనంతరం ఉత్సవ మూర్తులను రావిచెట్టు ప్రాంతానికి తీసుకు వస్తారు. అక్కడ అమ్మవారు కొంత సేపు విశ్రాంతి తీసుకున్న తర్వాత, తిరిగి కొండమీదకు తీసుకువెళ్తారు. ఇలా, పోలీసు అధికారులే పుట్టింటి పాత్ర పోషించి, అమ్మవారి ఉత్సవాలు నిర్వహించంటం మరెక్కడా కనిపించదు.

ఈ ఆచారం రావటానికి వెనుక చారిత్రక గాథ ఒకటి ఉంది. కొండవీటి రెడ్డి రాజుల కాలం నుంచి ఈ ఆచారం వచ్చినట్టు పరిశోధకులు అంచనావేస్తున్నారు. రెడ్డి రాజుల కాలంలో విజయవాడ ప్రాంతంలో పనిచేస్తున్న మంగయ్య అనే సిపాయికి అమ్మవారు స్వప్నంలో కనిపించి, తాను దుర్గమ్మనని, తన విగ్రహాన్ని ప్రతిష్ఠ చేయమని చెబుతుంది. స్వప్నంలో కనిపించిన ప్రకారం తవ్వకాలు జరిపిన మంగయ్యకు అమ్మవారి విగ్రహం లభిస్తుంది. ఈ విగ్రహాన్ని ఇంటికి తీసుకువెళ్తాడు మంగయ్య. అక్కడ మంగయ్య కుమార్తెకు అమ్మవారి ఒంటి మీదకు వస్తుంది. ఆ కుమార్తె అమ్మలో ఐక్యం చెందుతుంది. అమ్మ మహిమ తెలుసుకున్న మంగయ్య అమ్మ చెప్పిన రీతిలో విగ్రహాన్ని ప్రతిష్ఠ చేస్తాడు. ఇలా, మంగయ్య నుంచి అమ్మ ఆరాధన ఆచారంగా వస్తోంది.

కాలక్రమంలో సిపాయిలు రక్షకభటులుగా (పోలీసులుగా) మారినా, ఈ ఆచారం మాత్రం మారలేదు. పుట్టింటివారిగా సారె ఇవ్వటం నుంచి రథోత్సవం వరకు పోలీసులే ప్రధానపాత్ర పోషిస్తారు. కులమతాలతో సంబంధం లేకుండా ఈ స్టేషన్‌లో పనిచేసే అధికారి ఎవరైనా సరే అమ్మకు స్వయంగా సారె సమర్పిస్తారు. ఈ ఆచారాన్ని పోలీసుల నుంచి తప్పించాలని కొందరు ప్రయత్నిస్తే, వారికి ఎన్నో అవాంతరాలు ఎదురయ్యాయని కూడా ఇక్కడి వారు చెబుతారు.

కానిస్టేబుల్ నుంచి కమీషనర్ వరకు స్థాయీభేదాలు మరచి దసరా ఉత్సవాల్లో ఆనందంగా పాల్గొనటం దేశంలో మరెక్కడా కనిపించని అరుదైన ఆచారం. ఇలా, ఎన్నో మరెన్నో ప్రత్యేకతలతో విజయవాడ దసరా ఉత్సవాలు అత్యంత ఘనంగా జరుగుతూ, భక్తకోటిని అలరిస్తున్నాయి.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

టెండరు ప్రకటన నెం. VSKP-ELG-TL-AC-23-24-01 తేదీ. 09.10.2023

**పని పేరు:** విశాఖపట్నం కోచింగ్ డిపో వద్ద LHB టైపు AC వారంటీ కోచెస్‌లలో అమర్చిన రూఫ్ మౌంటెడ్ AC ప్యాకేజ్ యూనిట్స్ కొరకు సమగ్ర మెయింటెనెన్స్ కాంట్రాక్టు 19 నెలలు కాలం నిర్వర్తించుట.

**టెండరు విలువ:** ₹36,45,070.77, బిడ్ సెక్యూరిటీ: ₹72,900/-.

టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹3,540/-.

పూర్తి చేయు కాలం: 19 (పందొమ్మిది) నెలలు.

**టెండరు ముగింపు తేదీ మరియు సమయం:** 06.11.2023న 1330 గంటలు.

**టెండరు తెరచు తేదీ మరియు సమయం:** 06.11.2023న 1600 గంటలు.

పూర్తి వివరాలు & టెండరు డాక్యుమెంట్లు లభించు వెబ్‌సైట్ http://www.ireps.gov.in

జారీ చేయబడిన ఏదైన సవరణ కొరకు వెబ్‌సైట్ గమనించవలసినదిగా టెండరుదారులను కోరుచున్నాం.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు (G), వాల్తేరు

PR-659/O/23-24


## పల్లె పల్లెకు జనసేన

**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరంలో శుక్రవారం జనసేన పార్టీ నాలుగు మండలాల అధ్యక్షులు జన సైనికులు బైక్ ర్యాలీతో రోలుగుంట మండలంలో అన్ని గ్రామాలు తిరిగి పల్లె పల్లెకు జనసేన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పవన్ కు సంఘీభావం తెలిపారు.

# జైల్లో చంద్రబాబు నాయుడు ఆరోగ్యంపై గవర్నర్ జోక్యం చేసుకోవాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జైల్లో టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రాణానికి ముప్పు ఉందని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆందోళన వ్యక్తం చేశారు.జగన్ రెడ్డి చేస్తున్న అవినీతిని అడ్డుకుంటున్నందుకే చంద్రబాబును చంపాలని చూస్తున్నారు అని ఆరోపించారు. నెల రోజులలో 5కేజీలు బరువు తగ్గడమే దీనికి ఉదాహరణ అని అన్నారు.జైల్లో చంద్రబాబుకు ఏం జరిగినా దానికి ప్రభుత్వందే పూర్తి బాధ్యత అని అన్నారు. శుక్రవారం స్థానిక గవరపాలెం లో ఉన్న పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే చంద్రబాబును ప్రభుత్వం హత్య చేయాలనీ చూస్తుందని అన్నారు.చంద్రబాబు నాయుడుకి ఎటువంటి హానీ కలిగిన జగన్ రెడ్డి భాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు అని అన్నారు. చంద్రబాబు నాయుడుకి జైల్లో సరైన వైద్యం కూడా అందించడం లేదని ఆరోపించారు.

14సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తికి సౌకర్యాలు కల్పించకపోవడం దారుణం అని అన్నారు.చంద్రబాబు నాయుడు ఆరోగ్యంపై గవర్నర్ జోక్యం చేసుకోవాలని కోరారు. చంద్రబాబు నాయుడు కి వైద్య పరీక్షలు చేసి కావాలనే తప్పుడు నివేదికలను ఇస్తున్నారని ఆరోపించారు.చంద్రబాబు నాయుడుకు ఏమైనా జరిగితే చూస్తూ ఊరుకోం అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మళ్ళ సురేంద్ర, బొడ్డెడ జోగి నాయుడు, పోలారపు త్రినాథ్, బొద్దపు ప్రసాద్, సబ్బవరపూ గణేష్, దాడి జగన్, ఆకుల నానాజీ, వేగి కృష్ణ, మనసాల నానాజీ, భాను చంద్ర అఖిల్, అప్పల నాయుడు, కర్రీ మహాలక్ష్మి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సూర్య గ్రహణం నాడు మీ రాశి ప్రకారం ఈ వస్తువులు దానం చేయండి

అక్టోబర్ చాలా ప్రత్యేకమైన నెల. ఎందుకంటే ఈ మాసంలో సూర్యగ్రహణం, మహాలయ అమావాస్య, నవరాత్రులు, చంద్రగ్రహణం మొదలైనవి సంభవిస్తాయి. వీటిలో మొదటిది 2023 అక్టోబర్ 14న రెండవ సూర్యగ్రహణం. మహాలయ అమావాస్య కూడా ఈ రోజునే వస్తుంది. కాబట్టి ఈ సూర్యగ్రహణానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది.

అది కూడా ఈ గ్రహణ సమయంలో సూర్యుడు కన్యారాశిలో ఉంటాడు. ఈ గ్రహణం భారతదేశంలో కనిపించదు. అందువలన సూతక కాలం లేదు. అయితే, ఇది ఒక ఖగోళ దృగ్విషయం. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం, గ్రహణం యొక్క ప్రభావం అన్ని రాశులలో కనిపిస్తుంది. ఇది కొన్ని రాశులకు మంచిగానూ, కొందరికి చెడుగానూ ఉండవచ్చు.

ముఖ్యంగా గ్రహణ దుష్ఫలితాలు పోవాలంటే గ్రహణం రోజున కొన్ని వస్తువులను దానం చేయడం మంచిది. సూర్యగ్రహణం నాడు మీ రాశులను బట్టి ఏం దానం చేస్తే మంచి ఫలితాలు వస్తాయో ఇప్పుడు చూద్దాం.

**మేషరాశి:**కుజుడు మేష రాశికి అధిపతి. ఈ రాశుల వారు హనుమంతుడిని పూజించడం మంచిది. గ్రహణం యొక్క దుష్ప్రభావాలను నివారించడానికి, ఈ స్థానికులు బెల్లం మరియు ఎరుపు రంగు దుస్తులను ధరించవచ్చు.

**వృషభం:**వృషభ రాశిని శుక్రుడు పరిపాలిస్తాడు. ఈ రాశి వారు సూర్యగ్రహణ దుష్ఫలితాలను నివారించడానికి పాలు, పెరుగు, పంచదార, తెల్లని వస్త్రాలు మొదలైన వాటిని దానం చేయాలి. ఇలా చేయడం వల్ల లక్ష్మీదేవి ప్రసన్నులవుతుంది.



**మిధునరాశి:**మిథున రాశికి అధిపతి బుధుడు. ఈ స్థానికులు సూర్యగ్రహణం తర్వాత ఆవుకు ఆహారం ఇవ్వాలి. అంతే కాకుండా పచ్చి పప్పు, పచ్చి బట్టలు, పచ్చి కూరగాయలు మొదలైన వాటిని గ్రహణం రోజు దానం చేయవచ్చు.

**కర్కాటక రాశి:**కర్కాటక రాశికి చంద్రుడు అధిపతి. ఇలాంటి వారు సూర్యగ్రహణం రోజున పాలు, పెరుగు, తెల్లని వస్త్రాలు, పంచదార, ముత్యాలు వంటి తెల్లని వస్తువులను దానం చేయడం మంచిది.

**సింహ రాశి:**సూర్యుడు సింహ రాశికి అధిపతి. ఈ సింహ రాశి వారు సూర్యగ్రహణం యొక్క చెడు ప్రభావాలను నివారించడానికి బెల్లం, గోధుమలు, రాగి పాత్రలు, ఎరుపు లేదా నారింజ రంగుల దుస్తులను దానం చేయాలి.

**కన్య:**కన్యా రాశికి అధిపతి బుధుడు. ఈ రాశికి చెందిన వారు గ్రహణం రోజున పచ్చి పప్పు, పచ్చి కాయగూరలు, పచ్చి వస్త్రాలు, కంచు పాత్రలు మొదలైన వాటిని దానం చేయడం వల్ల దుష్ఫలితాలు తగ్గుతాయి.

**తులారాశి:**తులారాశిని శుక్రుడు పాలిస్తాడు. సూర్యగ్రహణం వల్ల ఈ రాశుల వారికి ఎదురయ్యే సమస్యలు రాకుండా ఉండాలంటే పాలు, పెరుగు, పంచదార, తెల్లని వస్త్రాలు వంటివి దానం చేయండి.

**వృశ్చిక రాశి:**కుజుడు వృశ్చిక రాశికి అధిపతి. ఈ రాశికి చెందిన వారు సూర్యగ్రహణం రోజున బెల్లం, ఎర్రటి వస్త్రాలు, పండ్లు మొదలైన వాటిని దానం చేస్తే మంచి ఫలితాలు ఉంటాయి.

**ధనుస్సు రాశి:**ధనుస్సు రాశికి అధిపతి గురు భగవానుడు. ఈ రాశి వారు సూర్యగ్రహణం రోజున పసుపు రంగులో ఉన్న పసుపు పండ్లు, శనగలు, పసుపు బట్టలు, శనగ పిండి, పసుపు పొడి వంటి వాటిని దానం చేయాలి.

**మకరరాశి**:శని మకర రాశికి అధిపతి. ఈ రాశికి చెందిన వారు శనిదేవునికి సంబంధించిన సూర్యగ్రహణం రోజున నువ్వులు, నల్ల బట్టలు, దువ్వెన, ఆవనూనె, ఇనుప పాత్రలు మొదలైన వాటిని దానం చేయాలి.

**కుంభ రాశి**:కుంభ రాశికి అధిపతి కూడా శని కావడంతో ఈ రాశుల వారు మకరరాశి వారికి చెప్పిన విధంగా నువ్వులు, నల్ల బట్టలు, దువ్వెన, ఆవనూనె, ఇనుప పాత్రలు దానం చేయాలి.

**మీనరాశి:**గురు భగవాన్ మీన రాశికి అధిపతి. ఈ రాశుల వారు సూర్యగ్రహణం రోజున గురు భగవానునికి సంబంధించిన పసుపు బట్టలు, పప్పు, పసుపు పండ్లు, పసుపు పొడి, శెనగపిండి మొదలైన వాటిని దానం చేయాలి.

## 10 వ వార్డ్ లో గడపగడపకు మన ప్రభుత్వం : ఎంవివి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం స్థానిక జీవీఎంసీ 10వవార్డ్ ఆదర్శనగర్, సాయిబాబాగుడి ముఖద్వారం నుండి వార్డు వైసిపి ఇంచార్జ్ మాజీ కార్పొరేటర్ జగ్గుపల్ల అప్పలరాజుతో కలిసి విశాఖ ఎంపీ తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త గౌరవనీయులు ఎంవివి సత్యనారాయణ 2వ రోజు శుక్రవారం పర్యటించారు.కార్యక్రమంలో బాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ - ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు.ఈ సందర్భంగా లిగౌరవనీయులు ఎం పి,ఎంవివి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు లా ముందుకు సాగుతున్నారని ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన నాటి నుండి నేటి వరకు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు.సంక్షేమ పరిపాలన దిశగా ప్రతి ఒక్కరు సంక్షేమ పాలనలో ఆనందంగా ఉన్నారని తెలిపారు అదే విధంగా రానున్న ఎన్నికలలో మరల ఏపీ ముఖ్యమంత్రిగా లిగౌరవనీయులు శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డిగారిని గెలిపించుకొనుటకు ప్రతి ఒక్కరూ వైసిపి ప్రభుత్వాన్ని గెలిపించే దిశగా అండగా ఉండాలని పిలుపు నిచ్చారు.

కార్యక్రములో వార్డు వైసిపి అధ్యక్షులు పత్తి వాడ కనకరాజు, ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ డైరెక్టర్ పత్తివాడ వెంకటలక్ష్మి, ఆంధ్రప్రదేశ్ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ కె.ఆర్ పాత్రుడు,విశాఖ పార్లమెంట్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బోండా శ్రీనివాసరావు, నగర మహిళా అధ్యక్షురాలు కృపా జ్యోతి, నగరకార్యదర్శిచొక్కర శేఖరరావు,మూడు జిల్లాల ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు అల్లంపల్లి రాజబాబు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ జోషీలా,గురువులు స్రవంతి కనకమహాలక్ష్మి, జయశ్రీ, మొల్లి,వెంకటరమణ, చింతా శ్రీను,గంగుల ఆనంద్ ముద్దాడ కృష్ణ , గొర్లె రామకృష్ణ అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు మహిళలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు


**విశాఖ సమాచారమ్**

ప్రతులకు, ప్రకటనలకు

సెల్: 9393949345

8247526179



**మీ ఆరోగ్యాన్ని పటిష్టంగా ఉంచుకుంటూ.....**

**మరికొంతమందికి అవకాశం కల్పించండి.**




- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

**కార్డోరియం ప్లస్**

అలకనంద హెర్బల్స్ వారి విశిష్ట ఉత్పాదన

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

**90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.**

**మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.**

**అందరూ ఆరోగ్యంగా ఉండండి.**

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీఎంపీ, బీఏఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి. స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.



**జనహిత ట్రస్ట్(రి)**

9-3-16, పిఠాపురం కోలని,

విశాఖపట్నం- 530003

ఫోన్: 8247526179

Compli

# విశేషం.. విశిష్టం.. దేవీ స్మరణం



శరత్కాలం వచ్చేనాటికి వర్షాకాలం ముగిసి ప్రశాంతత సంతరించుకుంటుంది. ఈ వాతావరణ మార్పు వ్యాధులకు కారణమవుతుంది. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుంచి నవమి వరకు శక్తి ఆరాధన పేరుతో శు చిగా ఉంటే అనారోగ్యాలు దరిజేరవు, మానసిక ప్రశాంతత చేకూరుతుంది.

శరత్కాలం వచ్చేనాటికి వర్షాకాలం ముగిసి ప్రశాంతత సంతరించుకుంటుంది. ఈ వాతావరణ మార్పు వ్యాధులకు కారణమవుతుంది. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుంచి నవమి వరకు శక్తి ఆరాధన పేరుతో శు చిగా ఉంటే అనారోగ్యాలు దరిజేరవు, మానసిక ప్రశాంతత చేకూరుతుంది. శరన్నవరాత్రుల పేరుతో నియమాలు, వేడుకల ఆంతర్యం అదే.

అశ్విని నక్షత్రంతో కూడిన మాసం ఆశ్వయుజ మాసం. ఈ మాసంలో వచ్చే శరన్నవరాత్రుల ప్రాధాన్యతను వర్ణిస్తూ..

**చందనం శీతలం ఆరోగ్యదం లోకే**
**చందనాదపి ఫ(బ)లవాన్ చంద్రికా**
**చంద్ర చందనయోరపి శీతలా ఆరోగ్యదా,**
**సౌందర్య సంపత్కరీ సుఖదా చ శరత్చంద్రికా** అన్నారు. లోకంలో చల్లనిదీ, ఆరోగ్యాన్నిచ్చేదీ చందనం. దాని కంటే శక్తి గలది పున్నమి వెన్నెల. అంతకంటే సుఖాన్ని, సౌందర్యాన్ని, సంపదలనూ ఇచ్చేది శరత్కాల వెన్నెల అనేది భావం.

**వాఙ్మయంలో శరత్కాలం** : కాళిదాసు మొదలు ఎందరో కవులు శరత్కాల వర్ణనలకు పెద్దపీట వేశారు. ఈ కాలంలో వచ్చే ఆశ్వయుజ పౌర్ణమి వాల్మీకి జయంతి. ఆయన రచించిన రామాయణం ఆధ్యాత్మిక వెన్నెల కురిపిస్తోంది- అంటారు రసహృదయులు. నన్నయ్య **'శారద రాత్రులుజ్జ్వల..'** అంటూ శరత్కాల వర్ణనతో రచన చాలించాడు. ఎర్రాప్రగడ శరత్కాల వర్ణనతో భారతాన్ని కొనసాగించాడు. విశేషం ఏమిటంటే.. నన్నయ రాత్రిని వర్ణిస్తే, ఎర్రన పగటి కాంతిని వర్ణించాడు. శరత్కాలంలో పగలు, రాత్రి కూడా సొగసైన ప్రకృతి సౌందర్యన్నే కలిగి ఉంటాయని నిరూపించారు. శరత్కాలంలో రాత్రిపూట ఆకాశాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తే నక్షత్రాల అమరిక సింహ వాహనంపై ఆదిపరాశక్తి ఉన్నట్లు ఉంటుందంటారు. ఈ ఖగోళ విన్యాసాన్ని సామాజిక పర్వంగా రుషులు వర్ణించారు.

రుతువుల్లో శరదృతువే ప్రధానమైందని పేర్కొంది రుగ్వేదం. ఎందుకంటే కారణాలు చాలానే ఉన్నాయి. శరత్కాలంలో ప్రధాన పాత్ర చంద్రుడిది. ఈ కాలంలో చంద్రకాంతి నిర్మలంగా, ప్రకాశవంతంగా ఉంటుంది. చంద్ర కిరణాల కాంతిలో ఆరోగ్య కారక గుణాలున్నాయి. ముఖ్యంగా మానసిక స్థితి మీద ఇది ప్రభావాన్ని చూపుతుంది.

**అభీష్టాలు నెరవేరుతాయి..** శరన్నవరాత్రుల్లో జగదంబను ఆరాధించేవారికి సర్వ శుభాలూ సంప్రాప్తిస్తాయని ప్రగాఢంగా విశ్వసిస్తారు. ఇవి అమ్మవారికెంతో ప్రియమైన రోజులు. 'దుర్' అంటే చెడు స్వభావం, 'గ' అంటే దాటడం. భక్తుని చెడు స్వభావాన్ని పోగొట్టి కష్టాలు దాటేట్లు చేసే శక్తి స్వరూపిణే దుర్గ. అందువల్ల శరన్నవరాత్రుల్లో దుర్గాదేవిని తొమ్మిది రూపాల్లో పూజించాలని దేవీ భాగవతం చెబుతోంది.

శరత్కాల చంద్రకాంతిలో ఔషధ గుణాలుంటాయి. కనుక ఆహార నియమాలు పాటిస్తూ, పూజావిధి నిర్వర్తించడం వల్ల సకలాభీష్టాలూ నెరవేరుతాయని బ్రహ్మాండ పురాణం తెలియజేస్తోంది.

**నవరాత్రులు.. నియమాలు..** శరన్నవరాత్రుల్లో అమ్మవారిని కన్యాకుమారి నుంచి కాశ్మీరం వరకూ వివిధ రూపాలు, పద్ధతుల్లో ఆరాధిస్తారు. అమ్మవారిని ఎలా ఆరాధించాలని మార్కండేయ మహర్షి అడిగితే.. **'ఉపవసేన నక్తేన చైవ ఏక భుక్తేన వాపునః శరన్నవరాత్ర దీక్షాం ఆచరేత్'** అంటూ బ్రహ్మ వివరించాడు. నియమాల్లో ముఖ్యమైంది ఉపవాస దీక్ష. చేయగలిగిన వాళ్లు- ఈ తొమ్మిది రోజులూ పాలు, పండ్లు మాత్రమే సేవించాలి. అలా చేయలేని వాళ్లు ఏకభుక్తం (పగలు పూజానంతరం తినడం) లేదా నక్తం (రాత్రి తినడం) చేయొచ్చునని భావం.

సాత్విక, రాజస, తామస అనే మూడు గుణాలూ సృష్టికి మూలం. వీటినే త్రిగుణాత్మక శక్తులు అంటారు. వీటికి మూలశక్తి ఆదిశక్తి అయిన పరమేశ్వరి. విశ్వ ప్రణాళికలన్నీ ఆ శక్తి స్వరూపిణి అధీనంలోనే ఉంటాయి. అందుకే ఆ శక్తిని జగన్మాత, త్రిశక్తి స్వరూపిణి అంటారు. దీక్షతో నిర్వహించే నవరాత్రులను పూజల ఆధారంగా సాత్విక, రాజస, తామస అని మూడు రకాలుగానూ నిర్వహిస్తారు. సాత్విక పూజ మోక్షాన్ని.. రాజస పూజ పదవులు, సంపదలను.. తామసిక పూజ కామితాలను ఇస్తుందని శాస్త్రవచనం. అలాగే దేవిని 'ఐం' బీజాక్షరంతో సరస్వతి రూపిణిగా, 'హ్రీం' బీజాక్షరంతో పార్వతిగా, 'శ్రీం' బీజాక్షరంతో లక్ష్మీదేవిగా ఆరాధించాలి. ఈ మూడూ విద్య, శక్తి, సంపదలకు ప్రతీకలు.

ఆశ్వయుజ మాసంలో విశ్వసృష్టికి మూలమైన పరబ్రహ్మ స్వరూపం అవ్యక్త, అద్వితీయ శక్తులతో అలరారుతుంది. అందువల్లే హరిహర బ్రహ్మాదులంతా ఆ శక్తిని ఆరాధిస్తుంటారు. విష్ణు నామాన్ని వెయ్యిసార్లు జపించడం కంటే శివనామం వందసార్లు జపించడం శ్రేష్టం. శివనామాలు వంద కంటే దేవీ నామం ఒక్కటైనా మేలంటారు. అంత విశిష్టమైన అమ్మవారిని శరన్నవరాత్రుల్లో స్మరిస్తే ఎంత విశేష ఫలితం ఉంటుందో వేరే చెప్పాలా!

# మనోలయమే మహాలయం



ప్రతి నెలా కృష్ణపక్షంలో ఆఖరి రోజు అమావాస్య. ఏడాదికి ఒకసారి వచ్చే మహాలయ అమావాస్య పితృదేవతలకు ప్రీతికరమైంది. ఈ రోజు పిండ ప్రదానం చేస్తే.. పితృదేవతలకు మోక్షం కలుగుతుంది. అంచేత ఈ రోజు మంచిదే. అమావాస్య అంటే సూర్యచంద్రులు ఇద్దరూ కలిసి ఒకేచోట ఉండటం.

మనకు చీకటంటే భయం. అది అజ్ఞానానికి చిహ్నం. సూర్యుడు జ్ఞానానికి, చంద్రుడు మనసుకు అధిపతులు. చీకట్లోంచి వెలుగు పుడుతుందని, చీకటి నుంచి వెలుతురులోకి వెళ్లమని ఉపనిషత్తులు తెలియ జేస్తున్నాయి. అమావాస్య శక్తిమంతమైన సమయం. మంత్రాలతో మహా శక్తులు సాధించవచ్చునంటారు. లయం అంటే ఆలింగనం. ఒకరిలో ఒకరు లీనం కావడం. ఒకేచోట విశ్రమించడం అన్నమాట. ఇది జీవాత్మ, పరమాత్మల సంయోగంగా పరిగణిస్తారు. అమావాస్య తర్వాత శుక్ల పాడ్యమి నుంచి చంద్రుడు దినదినం వృద్ధి చెందుతూ.. పౌర్ణమినాడు పదహారు కళలతో ప్రకాశిస్తాడు.

చైత్రమాసంలో శుక్ల పాడ్యమితో కొత్త ఏడాది ఆరంభమవుతుంది. ఆధ్యాత్మికంగా పరిశీలిస్తే, ఆత్మకారకుడైన సూర్యుడి వల్ల జ్ఞానాన్ని.. మనోకారకు డైన చంద్రుడిపైన నియంత్రణను సాధించుకోగల సదవకాశం అమావాస్య అందిస్తోంది. ఈ కలయిక యోగ సాధన ద్వారా సుస్థిరమైనప్పుడు సాధకులు స్థితప్రజ్ఞత పొందుతారు.

ధ్యానావస్థలో యోగి సమాధి స్థితికి చేరగానే మనసు ఆత్మ రతిలో నిరతిశయ ఆనందం పొందుతుంది. సుషుప్తిలో సామాన్యులు ఈ అనుభూతి తాత్కాలికంగా పొందితే.. ధ్యాన యోగులు ఈ అనుభూతిని శాశ్వతంగా పొందుతారు. పితృ దేవతలకు తర్పణం వదలడం ద్వారా వారికి ముక్తి లభిస్తుంది. భక్తిశ్రద్ధలతో మనసును మౌనపరిచి, పితరులను పుణ్యలోకాలకు చేర్చడం పుత్రధర్మం. మనోలయమే మహాలయం.

# భార్య పూజాఫలం భర్తకు దక్కుతుందా?



పురాణేతిహాసాలను అనుసరించి భర్త ఏ ధర్మకార్యం చేసినా, ఆ పుణ్యంలో సగభాగం భార్యకు వస్తుంది. భర్త చేసే పాప కార్యాల్లో మాత్రం ఆమెకి భాగం వెళ్లదు. అలాగే సహధర్మచారిణి ఎన్ని పూజలూ, పుణ్యకార్యాలూ చేసినా.. అందులో భర్తకు భాగం రాదు.

పురాణేతిహాసాలను అనుసరించి భర్త ఏ ధర్మకార్యం చేసినా, ఆ పుణ్యంలో సగభాగం భార్యకు వస్తుంది. భర్త చేసే పాప కార్యాల్లో మాత్రం ఆమెకి భాగం వెళ్లదు. అలాగే సహధర్మచారిణి ఎన్ని పూజలూ, పుణ్యకార్యాలూ చేసినా.. అందులో భర్తకు భాగం రాదు. **'ఆత్మావై పుత్రనామాసి'** అంటున్నాయి మన ధర్మశాస్త్రాలు. అంటే తండ్రి ప్రతిరూపాలు కుమారులు. అందుకే అతడి సిరిసంపదలతో పాటు పుణ్యపాపాల్ని కూడా సంతానం పంచుకుంటుంది. కుటుంబానికి యజమానిగా పురుషుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలంటోంది మన సనాతన ధర్మం. కుటుంబసభ్యులు ఎలాంటి తప్పులు చేయకుండా చూసుకోవాల్సింది ఇంటి యజమానే. పూజలు, సత్కార్యాలను విధిగా నిర్వహించాలి. ధర్మకార్యాల బాధ్యతను భుజానికెత్తుకోవాలి. భార్య గుడికి వెళ్తుంది కదా, పూజలు చేస్తోంది కదా- అని అతడు తప్పించుకోకూడదు- అన్నది పెద్దల హితవు. ఇంటి పెద్ద పుణ్యకార్యాల్లో పాలు పంచుకోక పోతే ఫలితం దక్కదు. ముందు తన ప్రవర్తనలో ఎలాంటి దోషాలూ దొర్లకుండా అప్రమత్తంగా ఉండాలి. భార్యాపిల్లలు తెలిసో తెలియకో ఏదైనా తప్పు చేస్తే సరిచేయాలి. పుత్ర కళత్రాదుల పాపకార్యాలను నిరోధించకుండా మిన్నకుంటే.. వారి పాపఫలంలో అతడికి వాటా ఉంటుంది.

# సహజసిద్ధంగా రక్తపోటును తగ్గించుకునే మార్గాలు ఇవే



అధిక రక్తపోటు. ఆరోగ్యకరమైన జీవనశైలి, మార్పులు రక్తపోటుకు కారణమయ్యే కారకాలను నియంత్రించవచ్చు. అధిక రక్తపోటును తగ్గించడంలో సహాయపడే ఆ మార్గాలు ఏమిటో తెలుసుకుందాము. శారీరక శ్రమను పెంచడం, బరువు తగ్గడం, వ్యాయామం రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది.

హృదయనాళ వ్యవస్థ బలోపేతం కావాలంటే ప్రతి వారం 150 నిమిషాల మితమైన శారీరక శ్రమను చేయాలని లక్ష్యంగా పెట్టుకోవాలి. ఆహార పదార్థాల్లో ఉప్పును తగ్గించుకోవాలి. సోడియం స్థాయిలు తక్కువగా వుండేట్లు చూసుకోవాలి. ధ్యానం, దీర్ఘ శ్వాస, మసాజ్ ద్వారా కండరాల సడలింపుతో బీపీ కంట్రోల్ అవుతుంది.

యోగా, ప్రశాంతమైన నిద్ర కూడా ఒత్తిడి స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతాయి. ధూమపానం, మద్యపానం తదితరాలకు దూరంగా వుండాలి. అధికంగా మద్యం సేవించడం వల్ల రక్తపోటు పెరుగుతుంది. పొగాకు పొగలోని రసాయనాలు శరీర కణజాలాలను దెబ్బతీస్తాయి. రక్తనాళాల గోడలను గట్టిపరుస్తాయి.

# బ్లడ్ షుగర్ స్థాయిలు పెరిగాయా..?



మారుతున్న జీవన శైలితో పటు మనం అనుసరించే ఆహార శైలి మరియు జీవన విధానం కారణంగా చాలా మంది డయాబెటిస్ వ్యాధి బారినపడుతున్నారు. డయాబెటిస్ సమస్య కారణంగా బ్లడ్ షుగర్ పెరిగే సమస్య కూడా ఉంటుంది. కొంతమందిలో ఈ బ్లడ్ షుగర్ అకస్మాత్తుగా పెరుగుతుంది. దీని కారణంగా ఈ సమస్యతో బాధ పడేవారు భయాందోళనలకు గురై.. దీని కారణంగా ఎన్నో రకాల సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఈ పరిస్థితి నుండి మధుమేహ వ్యాధిగ్రస్థులు రక్షణ పొందడానికి శ్రద్ధ వహించాల్సిన విషయాల గురించి తెలుసుకుందాం.

**ఎక్కువగా నీళ్లు తాగాలి..** బ్లడ్ షుగర్ అకస్మాత్తుగా పెరిగినప్పుడు.. ఎక్కువగా నీరు త్రాగాలి. అలా తాగడం వల్ల శరీరం సాధారణం స్థితికి చేరుతుంది. నీరు ఎక్కువగా తాగడం వల్ల రక్తంలోని అదనపు ద్రవం మూత్ర రూపంలో బయటకు వెళ్ళటం వలన శరీరానికి మేలు చేస్తుంది. కావున డయాబెటీస్ ఉన్న వారిలో బ్లడ్ షుగర్ స్థాయిలు పెరిగితే వెంటనే నీటిని తాగండి.

**ఎక్కువగా వ్యాయామం..** శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవడానికి వ్యాయామం చేయడం చాలా అవసరం. బ్లడ్ షుగర్ అధికం అయినప్పుడు వ్యాయామం చేయడం వలన శరీరంలోని బ్లడ్ షుగర్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. కావున మధుమేహ వ్యాధి గ్రస్తుల శరీరంలో చెక్కర స్థాయిలో పెరిగినపుడు తప్పక వ్యాయామాలను అనుసరించండి.

**ఆహారపు అలవాట్లలో మార్పులు..** కొందరికి భోజన సమయం నిర్ణితంగా ఉండదు. దాని వల్ల భవిష్యత్తులో అనేక సమస్యలను ఎదురుకోవాల్సి వస్తుంది. ఈ సమస్యల్లో బ్లడ్ షుగర్ పెరగడం కూడా ఒకటి. కావున భోజన సమయాన్ని మార్చుకోవడం చాలా అవసరం.

**ఒత్తిడిని జయించటం..** ఒత్తిడి వలన కూడా శరీర రక్తంలోని చెక్కర స్థాయిలు అమాంతం పెరిగిపోతాయి. కావున స్ట్రెస్ కి గురయినపుడు వేరే ఏవైనా పనుల ద్వారా కానీ.. మెడిటేషన్.. అంకెలు లెక్కించటం ద్వారా కానీ ఒత్తిడిని దూరం చేసుకోవచ్చు. ఫలితంగా రక్తంలోని చెక్కర స్థాయిలు తగ్గి సాదారణ స్థితికి చేరుకుంటారు.

**సరైన సమయం పాటు నిద్ర..** సరైన సమయం పాటు నిద్ర లేకపోతే.. శరీరంలో చెక్కర స్థాయిలు గణనీయంగా పెరుగుతాయి. కావున రోజులో 8 గంటల పాటు సరైన నిద్ర అవసరం. రోజులో తప్పనిసరిగా 8 గంటలు విశ్రాంతి తీసుకోవటం మరవకండి.

# కాలానికి కొలమానాలు తిథులు



వివాహం, గృహప్రవేశం, విద్యాభ్యాసం.. దేనికైనా తిథి వార నక్షత్రాలు చూస్తాం. పుట్టిన నక్షత్రానికి ప్రస్తుత తిథి అనుకూలమో కాదో తెలుసుకుంటాం. మరింత నమ్మితే.. మొక్క నాటడం నుంచి దూర ప్రయాణం వరకూ- దేనికైనా తిథులు పాటిస్తారు. అంత ప్రాముఖ్యత ఉంది వాటికి.

చాంద్రమానం ప్రకారం తిథి వార నక్షత్ర కరణ యోగాలు కాలానికీ, కాలగమనానికీ సహకరించే పంచాంగాలు. రోజులో 16 నుంచి 19 గంటల పాటు సాగే సమయాన్ని తిథి అంటారు. ఈ పదహారు తిథులూ- పదహారు కళలకు నిలయాలు. ఒక్కో తిథికి ఒక్కో విశేషం ఉంది. దేని ప్రత్యేకత దానిదే. ఒక్కో తిథికి ఒక్కో దేవత అధిదేవతగా నిలిచి, సంచార ఫలాలను అందజేస్తూ లోకాన్ని సర్వదా రక్షిస్తోంది.

**పాడ్యమి** : ఇది మొట్టమొదటి తిథి. దీనికి ప్రతిపత్తు అనే మరో పేరుంది. పాడ్యమి నాటి పూజ ఇహపర సౌఖ్యాలను అందిస్తుంది. పాడ్యమికి అధిదేవత అయిన అగ్నిదేవుని ఈ తిథి రోజున పూజించాలి. ముఖ్యంగా మార్గశిర పాడ్యమి నాడు విధిగా అగ్నిదేవుని ఆరాధించాలి. చైత్రశుద్ధ పాడ్యమి కూడా విశిష్టమే. ఆరోజే ఉగాది పర్వదినం. పాడ్యమి బ్రహ్మదేవుడికి ఎంతో ఇష్టం. అందుకే ఈ తిథినాడు బ్రహ్మ దేవుని పూజించాలి. దేవీ నవరాత్రులు ఆరంభమయ్యే ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి రోజున ఆదిపరాశక్తిని ఆరాధిస్తాం.

**విదియ** : ఇది లక్ష్మీనారాయణులను, అశ్వినీ దేవతలను పూజించే తిథి. దీనికి అశ్వినీ దేవతలు అధిదేవతలు. కార్తిక శు ద్ధ విదియ భగినీ హస్త భోజన పర్వదినం. సోదరుడైన యమధర్మరాజును యమునాదేవి ఇంటికి పిలిచి వండిపెట్టి, వరాలు పొందింది. అన్నదమ్ములకు ప్రేమగా తినిపించి, వారి ఆత్మీయతను పొందుతున్న రాఖీ సంప్రదాయం అలా వచ్చిందే. విదియ నాడు మృత్యుభయ నివారణకు యమదేవుని పూజిస్తారు. ఈరోజు చేసే పూజ ఆయురారోగ్యాలనిస్తుంది.

**తదియ** : దీనికి అధిదేవత గౌరీదేవి. చైత్ర శుక్ల తదియ పరమశివుడు- పార్వతీదేవిని వివాహమాడిన రోజు. ఆ రోజు అర్ధనారీశ్వర రూపాన్ని ఆరాధిస్తారు. అట్ల తదియ, ఉండ్రాళ్ల తదియ, అక్షయ తృతీయలు విశిష్ట దినాలు. తదియ నాటి పూజ సౌభాగ్యాన్నిస్తుంది.

**చవితి** : ఇది గణేశునికి ప్రీతికరమైన తిథి. భాద్రపద శుద్ధ చవితి వినాయక చవితి. ఆరోజు చేసే పూజ సిద్ధిని, బుద్ధిని ఇస్తుంది. ప్రతి మాసంలో బహుళ చవితి రోజున సంకటహర చతుర్థి వ్రతం చేస్తారు. ఇది కష్టాలను తొలగిస్తుందని నమ్ముతారు. కార్తిక చవితి నాగుల చవితి పర్వదినం. ఈ తిథికి అధిదేవత విఘ్నాలను తొలగించే వినాయకుడు.

**పంచమి** : ఈ తిథిని శ్రీ తిథి అని కూడా అంటారు. సకల దేవతలకూ ఇష్టమైంది. ఈరోజు ఏ దేవతను పూజించినా విద్య, ఆయుష్షు అందుతాయి. నాగ పంచమి, రుషి పంచమి పర్వదినాలు. పంచమి తిథికి అధిదేవత నాగదేవత.. అంటే ఆదిశేషుడు.

**షష్ఠి** : షణ్ముఖుడికి చాలా ఇష్టమైంది. కుమార షష్ఠి మహాపర్వదినం. షష్ఠి రోజు చేసే పూజ ముక్తిని ప్రసాదిస్తుంది. ఈ తిథికి అధిదేవత కుమారస్వామి.

**సప్తమి** : సప్త అశ్వాల రథాన్ని అధిరోహించిన సూర్యదేవుడు ఈ తిథికి అధిదేవత. సప్తమి నాడు చేసే పూజ సకల పాపాలూ పోగొడుతుంది. ఈ రోజున సూర్యుణ్ణి ఆరాధించడం శ్రేష్ఠం. అలాగే సరస్వతీదేవిని పూజిస్తే కోరిన విద్య లభిస్తుంది.

**అష్టమి** : శ్రావణ బహుళాష్టమి శ్రీకృష్ణ పరమాత్ముని జన్మదినం. ఆదిపరాశక్తి- యోగమాయాదేవి రూపంలో యశోదమ్మకు జన్మించిన రోజు. శ్రీకృష్ణాష్టమి, దుర్గాష్టమి పర్వదినాలు. అష్టమి రోజున ఏ దేవతను పూజించినా మోక్షం తథ్యం. ఈ తిథికి అష్టమాతృకలైన బ్రాహ్మి, మాహేశ్వరి, కౌమారి, వైష్ణవి, వారాహి, మాహేంద్రి, చాముండి, మహాలక్ష్మి- అధిదేవతలు.

**నవమి** : చైత్రశుద్ధ నవమి శ్రీరామచంద్రుని జన్మదినం. మహర్నవమి, శ్రీరామ నవమి పర్వదినాలు. నవమి రోజు చేసే పూజ మోక్షాన్నిస్తుంది. ఈ తిథికి అధిదేవత దుర్గాదేవి.

**దశమి** : సర్వ జగానికీ, సకల విజయాలనూ ప్రసాదించే మహాతిథి ఇది. సాక్షాత్తు జగన్మాతకే విజయాన్ని కలుగజేసిన రోజు విజయదశమి. అందుకే అపరాజిత అయిన ఆదిపరాశక్తిని ఈ రోజున పూజించాలి. దశమినాటి పూజ శక్తిని ప్రసాదిస్తుంది. ఈ తిథికి ఇంద్రాది దశదిక్పాలకులు అధిదేవతలు.

**ఏకాదశి** : ఏకాదశి విష్ణువు నుంచి ఉద్భవించిందని పురాణాలు చెబుతున్నాయి. శ్రీ మహా విష్ణువు ఉత్తర ద్వార దర్శనంతో వైకుంఠ ప్రాప్తిని కలిగించే ముక్కోటి (వైకుంఠ) ఏకాదశి మహాపర్వదినం. ఏకాదశి తిథికి అధిదేవత కుబేరుడు. ఈ రోజు విష్ణుమూర్తికి ఎంతో ప్రియమైంది.

**ద్వాదశి** : ఇది వామన, త్రివిక్రమ మూర్తులకు, లక్ష్మికి ప్రతిరూపమైన తులసిమాతకు ఇష్టమైన తిథి. కార్తిక శుద్ధ ద్వాదశిని క్షీరాబ్ధి ద్వాదశి అంటారు. ఆ రోజు తులసీనారాయణులకు (తులసి కొమ్మకి, ఉసిరిక కొమ్మకి) కల్యాణం చేసి పూజిస్తారు. ద్వాదశి రోజున చేసే పూజతో ఇహలోకంలో భుక్తి, పరలోకంలో ముక్తి ప్రాప్తిస్తాయి. ఈ తిథికి అధిదేవత విష్ణువు.

**త్రయోదశి** : ఈ తిథి శివకేశవులకూ, శనిదేవుడికీ ప్రీతికర మైంది. శనివారం నాడు త్రయోదశి తిథి కలిస్తే అది విశిష్ట దినం. ఆ రోజు శనిదేవుడికి తైలాభిషేకం చేసి, అనుగ్రహం పొందుతారు. త్రయోదశి రోజు చేసే పూజ ఇహలోక సౌఖ్యాన్నిస్తుంది. ఈ తిథికి అధిదేవత ధర్ముడు.

**చతుర్దశి** : శివకేశవులకు ఇష్టమైన తిథి ఇది. లోక కంటకుడైన నరకాసురుణ్ణి సంహరించి విశ్వ శ్రేయస్సు చేకూర్చింది ఈ రోజే. చతుర్దశి నాడు చేసే పూజ ఆనందాన్ని అందిస్తుంది. ఈ తిథికి అధిదేవత రుద్రుడు.

**అమావాస్య** : శివుడికి ఇష్టమైన తిథి ఇది. నరకాసురుణ్ణి వధించిన ఆనందంతో వేడుక చేసుకునే దీపావళి పర్వదినం ఆశ్వయుజ అమావాస్య నాడే. శుభ, అశుభ కర్మలకు అమావాస్య పెట్టింది పేరు. పితృదేవతలకు ప్రీతిని కలిగించేది మహాలయ అమావాస్య. ఈరోజు చేసే పూజ కైలాస ప్రాప్తిని కలిగిస్తుంది. ఈ తిథికి అధిదేవతలు పితృదేవతలు.

**పూర్ణిమ** : వరాహమూర్తి, భూదేవి, సావిత్రీ మాతలకు ప్రియమైన తిథి ఇది. వైశాఖ పూర్ణిమ, గురుపూర్ణిమ, శ్రావణ పూర్ణిమ (రాఖీ), కార్తిక పూర్ణిమలు పర్వదినాలు. పూర్ణిమరోజు చేసే పూజ విద్య, వినయ, శక్తి, ధైర్య సౌభాగ్యాలను ఇస్తుంది. ఈ తిథికి అధిదేవత చల్లదనాల చంద్రుడు.

ఆయా తిథులకు ప్రత్యేకత, విశిష్టత ఉన్నప్పటికీ.. నిజానికి ప్రతి రోజూ పర్వదినమే. తిథి పేరు ఏదైనా.. పూజా విధానం వేరైనా- ఆరాధించేది కాలస్వరూపుణ్ణే. తిథి కాలానుగుణం. కాలం భగవదనుసరణం. కాలమే భగవంతుడు.

# బ్రహ్మోత్సవాలకు "రాంభట్ల"




తిరుమలలో ఈ నెల 15 నుండి 23 వరకు జరిగే శ్రీవేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో నగరానికి చెందిన ప్రముఖ రచయిత, వ్యాఖ్యాత శ్రీరాంభట్ల నృసింహశర్మ పాల్గొంటున్నారు. 16 వ తేది రాత్రి హంస , 17ఉదయం సింహ వాహన సేవలకు రాంభట్ల ప్రత్యక్ష వ్యాఖ్యానం చేస్తారు."శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానెల్(ఎస్వీబీసి)ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేస్తుంది.

దూరదర్శన్ ద్వారా దూరదర్శన్ సప్తగిరి ప్రసార వాహిక ద్వారా కూడా శ్రీరాంభట్ల నృసింహశర్మ తమ బ్రహ్మోత్సవ వ్యాఖ్యానాన్ని అందిస్తున్నారు.ఈ నెల 20వ తేది రాత్రి గజవాహనం, 21 వ తేది ఉదయం సూర్యప్రభ వాహన సేవలకు ప్రత్యక్ష వ్యాఖ్యాన కైంకర్యం చేస్తున్నట్టుగా ఓ ప్రకటనలో తెలియజేసారు.

# భరణికంలో బాబుతో నేను కార్యక్రమం



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం భరణికం గ్రామంలో మాజీ సర్పంచ్ బొండా తాతారావు సారథ్యంలో బాబు తో నేను అనే కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీయ్యపు చిన్నా మరియు రాష్ట్ర బీసీ సెల్ సెక్రెటరీ అట్టా సన్యాసి అప్పారావు, పరవాడ గ్రామ టిడిపి నాయకులు పైలాబుజ్జి,పూర్ణ, పైలా కృష్ణ, మేడిసెట్టి మాణిక్యం, పాల్గొనీ గ్రామ పురవీధుల్లో ఇంటి ఇంటికి తిరిగి మీ భవిష్యత్తుకు గ్యారెంటీఇది బాబు గ్యారెంటీ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు కు సంఘీభావం తెలుపుతూ జగన్మోహన్ రెడ్డి చేస్తున్నా అరాచక పాలన గురించి ప్రజలకు తెలియజేస్తూ చంద్రబాబు అధికారంలో రాగానే మహిళలకు పెద్దపీట వెయ్యబోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భరణికం గ్రామ ప్రధాన కార్యదర్శి, మునశల కోటేశ్వరరావు, బూత్ కమిటీ అధ్యక్షులు నేతల సోమేశ్వరరావు, పెదిశెట్టి వెంకట సత్యరావు,శట్టా శ్రీను,సమ్మింగి చిన్నారావు,వడిసల అప్పల రాజు, ఇంధల వరలక్ష్మి ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# 15 నుండి శ్రీ క్షేత్రంలో శరన్నవరాత్రి మహోత్సవాలు



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రంశ్రీ క్షేత్రంలో కొలువై ఉన్నఅష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 15వ తేదీ నుంచి 24వ తేదీ వరకుశరన్నవరాత్రి మహోత్సవాలు నిర్వహిస్తున్నామని దేవాలయం ధర్మకర్తలు దుర్గ బాలాజీ ఉమాదేవి దంపతులు పేర్కొన్నారు. గురువారం ఉదయం దేవాలయంలో నిర్వహించిన కార్యక్రమంలోఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన ప్రతులను ఆవిష్కరించి మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన సుదర్శన హోమం ,18వ తేదీన వైనతేయ ఇష్టి ,20వ తేదీన సామూహిక అక్షరాభ్యాసాలు ,23వ తేదీన వెంకటేశ్వర స్వామికి అభిషేకాలు ,,అదే రోజు సాయంత్రం తులసి దళాలతో విష్ణు సహస్రనామార్చన ,24వ తేదీ ఉదయం ఆయుధ పూజ ,సాయంత్రం ఉంజల్ సేవ ఉంటాయని అన్నారు .15వ తేదీన ఆదిలక్ష్మికి ,16వ తేదీన ధాన్య లక్ష్మి కి ,17వ తేదీన ధైర్యలక్ష్మికి ,18వ తేదీన సంతానలక్ష్మికి ,19వ తేదీన గజలక్ష్మికి ,20వ తేదీన విద్యాలక్ష్మికి ,21వ తేదీన విజయలక్ష్మి కి ,22వ తేదీన ధనలక్ష్మి కి పంచామృత అభిషేకాలు ఉంటాయని భక్తులు పూజలలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు ఈ కార్యక్రమంలో దేవాలయం అర్చకులు , చామర్తి రమేష్ ఆచార్యులు , చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు పాల్గొన్నారు

# అగ్రవర్ణాల నుండి నన్ను నా కుటుంబాన్ని రక్షించండి దళితుడు ఆవేదన



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమునిపట్నం నియోజకవర్గం పద్మనాభం మండలం బాందేపురం గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన దండదేటి.అప్పన్న, కుటుంబం పై గ్రామ సర్పంచ్ ఆదిలక్ష్మి భర్త వాదగని.పైడి నాయుడు మరికొందరు వ్యక్తులు తో ప్రాణహాని ఉందని అప్పన్న ఆరోపించారు. పద్మనాభం పోలీస్ స్టేషన్ లో అప్పన్న పై ఇచ్చిన తప్పుడు ఫిర్యాదు పై పద్మనాభం పోలీస్ స్టేషన్ ఎదుట దళితులు నిరసన తెలియజేశారు. బాందేపురంలో పలు అభివృద్ధి కార్యక్రమాల పనులు సంబంధించి మండల వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దండేటి.అప్పన్న నిర్వహిస్తుంటాడు. ఇందులో భాగంగా సిసి రోడ్డును అప్పన్న నే చెయ్యమని గ్రామ పెద్దల సమక్షంలో సర్పంచ్ భర్త పైడి నాయుడు అప్పగించాడని తెలిపారు.దండేటి. అప్పన్న గ్రామంలో సీసీ రోడ్డుకు సంబంధించెందుకు సిమెంట్, ఇసుక,పిక్క,వేసి పనులు ప్రారంభించే సమయంలో పైడినాయుడు వచ్చి నీవు పని చేయకు నేను చేస్తాను నీకు మెటీరియల్ కు అయినా ఖర్చు నేను ఇస్తాననడంతో అప్పన్న అంగీకారం తెలిపారన్నారు.రెండు రోజులు క్రిందట బందేపురం సచివాలయం మేడ పై సర్పంచ్ భర్త పైడినాయుడు ను అప్పన్న కలిసి మెటీరియల్ ఖర్చు ను అడుగగా కులం పేరుతో దూషించి,డబ్బులు అడిగితే చంపి వేస్తానన్నాడని ఆరోపణ చేశారు. ఈ విషయంపై 12 తేది రాత్రి 9:00గంటలకు అప్పన్న పద్మనాభం పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చెయ్యటానికి వెళ్తా సీఐ సన్యాసి నాయుడు నీపై పైడి నాయుడు పిర్యాదు చేసాడని ఆ ఫిర్యాదు తో నీపై కేసు కడతానని సీఐ ఫోన్ లో బెదిరించారని ఆరోపణ చేశారు.కొన్ని గంటల వరకు అప్పన్న ఇచ్చిన ఫిర్యాదు సీఐ తీసుకో పోవడంతో బాధితులు స్టేషన్ ఎదుట నిరసన తెలియజేశారు. తర్వాత సీఐ. సన్యాసినాయుడు వచ్చి పిర్యాదును స్వీకరించి దర్యాప్తు చేసి ఇరు వర్గాలపై కేసులు కడతామని దండేటి.అప్పన్నకు హామీ ఇచ్చారని తెలిపారు.తనపై తన కుటుంబం పై ప్రాణహాని ఉందని, గతంలో దళితురాలైన మా అక్కను కులం పేరుతో దూషించి గాయపరిచరాని ఇప్పటికీ వాళ్ళ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు ఉందని అది కక్ష సాధింపుగా ఇప్పుడు నన్ను నా కుటుంబన్ని చంపాలని చూస్తున్నారని దళితుడైన దండేటి. అప్పన్న ఆరోపణ చేసి రక్షించమని పోలీసు ఉన్నతాధికారులు తన ఆవేదన వ్యక్తపరిచాడు.

# ఏయూలో ఆచార్య జోస్యుల సంస్మరణ సభ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వకళాపరిషత్, తెలుగు విభాగం అధ్వర్యంలో తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షతన ఆచార్య జోస్యుల సూర్యప్రకాశరావు సంస్మరణ సభ నిర్వహించబడింది. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం జరిగిన సభలో సీనియర్ ఆచార్యులు జి యోహాన్ బాబు మాట్లాడుతూ ఆచార్య జోస్యుల సూర్యప్రకాశరావు ఆంధ్రవిశ్వవిద్యాలయంలో తెలుగు విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ఉద్యోగ జీవితం ప్రారంభించి వార్డెన్ గా ,యన్ యస్ యస్ ఆఫీసర్ పని చేసి ఆ పదవులకే వన్నెతెచ్చారన్నారు. తన గురువైన జోస్యుల బహుభాషాకోవిదులని దాదాపు 12 భాషలలో అనర్గళంగా మాట్లాడగల శక్తి సంపన్నుడన్నారు.అటు సంస్కృతం లోను ఇటు తెలుగు లో మరొకవైపు హిందీ లోను సాధికారంగా పట్టు సాధించిన జోస్యుల మంచి సాహిత్యాన్ని సృష్టించారన్నారు.అయన కాశీ విశ్వ విద్యాలయం లో తెలుగు ఆచార్యులుగా ప్రవేశించి తెలుగు శాఖాధ్యక్షులై ఆ విభాగ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేశారన్నారు.విద్యార్థులను కన్నబిడ్డల వలే ఆదరించారని ఆనాటి సంఘటలను గుర్తు చేసు కున్నారు. ఆత్మీయ అతిథిగా విచ్చేసిన నవసాహితి ఇంటర్నేషనల్ చెన్నై సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ యస్ సూర్య ప్రకాశరావు మాట్లాడుతూ గురువులను స్మరించుకోవడం వారి మీద ఉన్న గౌరవాన్ని తెలియజేస్తుందన్నారు.

ఈ కార్యక్రమం లో తెలుగు ఆచార్యులు డా ఏ సీతారత్నం, డా ఏ ఈశ్వరమ్మ ,ఆచార్య బూసి వెంకటస్వామి,డా కట్టిపోగు రత్నశేఖర్ ,డా పెండ్యాల లావణ్య ,డా ఏ వెంకటేశ్వర్లు (యోగి), కొప్పిసెట్టి కుశరాజు,నవసాహితీ ఇంటర్ నేషనల్ చెన్నైట్క సంస్థ ప్రతినిధులు డా టి గోపీచంద్ ,యడవల్లి సుధాకర్ ,పి మాధవి, ఉండవల్లి సుజాతామూర్తి, పరిశోధక విద్యార్థులు,స్నాతకోత్తర విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ పేదవాడికి తోడుగా జగనన్న ఆరోగ్య సురక్ష..!



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల ఆరోగ్య దృష్ట్యా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని నేడు జీవీఎంసీ పరిధిలో పదో వార్డు లో అంగరంగ వైభవంగా జోనల్ కమిషనర్ శ్రీమతి కనకమహాలక్ష్మి మరి యు 10వ వార్డు వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్, మాజీ కార్పొరేటర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జగుపిల్ల అప్పలరాజు చేతుల మీదుగా ప్రారంభించారు. జడ్సీ గారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఇలాంటి పథకాలు ప్రారంభించడం చాలా ఆనందకరమని తెలియజేశారు. మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి గారు ప్రారంభించిన ఈ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రజలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

విశాఖ జిల్లా ఐటీ విభాగం అధ్యక్షుడు జెసిఎస్ మండల ఇంచార్జ్ బొండా ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఉన్న పేద ప్రజలు ఆరోగ్యంగా సుఖసంతోషాలతో ఉండాలి అని అహర్నిశలు కోరుకునే వ్యక్తి మన ప్రియతమ నేత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. మన విశాఖ తూర్పు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి వైపు పరుగులు పెట్టించాలంటే ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే విశాఖ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త , విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంవీవీ సత్యనారాయణని రానున్న ఎన్నికల్లో అఖండ మెజారిటీతో గెలిపించి మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎడ్యుకేషనల్ డైరెక్టర్ శ్రీమతి పతివాడ వెంకటలక్ష్మి కనకరాజు, తూర్పు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, బొండా శ్రీను, ఓమ్మి శ్రీను, పతివాడ కనకరాజు, వరలక్ష్మి, కే కన్నబాబు, కనకల కృష్ణ , ముద్దాడ కృష్ణ, చింత శ్రీను, బి శారద, స్రవంతి, రాధా, ఎం కుమారి. యు వి రమణ, కొలుసు సంపత్, జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# బొబ్బిలి వీణకు అంతర్జాతీయ ఖ్యాతి లభించేలా కృషి



**విజయనగరం:** బొబ్బిలి వీణ స్థానిక సంప్రదాయ కళ గా మిగిలిపోకుండా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్ జరిగేలా చూస్తామని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. అందుకోసం హస్త కళాకారుల కు అవసరమగు సాంకేతిక నైపుణ్య శిక్షణ లు ఇచ్చి ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. బొబ్బిలి వీణ వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ క్రింద అవార్డ్ కు నామినేట్ అయిన సందర్భంగా కళాకారులను కలసిన అనంతరం శుక్రవారం కేంద్ర బృందం జిల్లా కలెక్టర్ ను తన ఛాంబర్ లో కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వీణలు తయారు చేసే కళాకారులకు కావలసిన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామన్నారు. జాతీయ స్థాయి లో జియోగ్రాఫికల్ ఇండెక్స్ తో అనుసంధానం చేయడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర బృందం సభ్యులు రాబిన్ చరియన్, నమీరా, జిల్లా చేనేత అధికారి మురళి కృష్ణ, అభివృద్ధి అధికారి వసంత, జిల్లా పర్యాటక అధికారి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# టూరిజం కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** అల్లూరి సీతారామరాజు జిల్లా, పరిధిలో ఉన్న ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ లో వివిధ కేటగిరీలో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అనేక సందర్భంలో టూరిజం యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు తేదీ 14. 9 .2002 సం" లో టూరిజం ప్రిన్సిపల్ సెక్రెటరీ , మేనేజింగ్ డైరెక్టర్ ఎస్సి, ఎస్టి కమిషనర్ చైర్మన్ వారి సమక్షంలో విజయవాడ సెక్రటేరియట్ లో ఈ యొక్క సమస్యలను తెలియజేసి మొత్తం ఆంధ్రప్రదేశ్ టూరిజం శాఖ నుంచి రివ్యూ మీటింగ్ కూడా జరిగిందని. అయినప్పటికీ నేటికీ సంవత్సరాలు గడుస్తున్న కానీ ఏ ఒక్క డిమాండ్ కూడాను నెరవేరలేదు. ఎన్నోసార్లు విజయవాడ హెడ్ ఆఫీస్ కు పోయి విన్నపించిన కానీ యాజమాన్యం కి స్పందన లేకపోవడంతో అందుకు కార్మికులంతా ఏకతాటి ఈ నెల అనగా తేదీ 22.10. 23 తర్వాత సమ్మెలోనికి వెళ్లడానికి నిర్ణయించుకున్నామని ఆంధ్రప్రదేశ్ టూరిజం లో పనిచేస్తున్న కార్మికులంతా ఏకతాటిఐ ఈ నిర్ణయానికి తీసుకోవడం జరిగిందని. ఇప్పటికీ టూరిజం యాజమాన్యం , కార్మికుల పట్ల సానుకూలమైన స్పందనతో తక్షణమే డిమాండ్లను పరిష్కారం చేయాలని కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఈరోజు మొదటి రోజుగా నల్ల బ్యాడ్జి నిరసన తెలియజేశారు. ఈ తరుణంలో టూరిజం యాజమాన్యం డిమాండ్లను పరిష్కరించనిచో ఈ నెల 22.10.2023 నుంచి సమ్మె బాటలో ప్రయాణిస్తామని టూరిజం కార్మికులు నిర్ణయించడం జరిగిందని..

# డైట్లో గుడ్డు దినోత్సవం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భారత దేశం గుడ్ల ఉత్పత్తిలో ప్రపంచంలో మూడవ స్థానంలో ఉన్నా, వినియోగంలో మాత్రం 115 స్థానంలో ఉందని, అందుకే గుడ్డు వినియోగంపై ప్రజల్లో అవగాహన పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని డైట్ ప్రిన్సిపాల్ ఎల్.సుధాకర్ అన్నారు.

డైట్లో శుక్రవారం ప్రపంచం గుడ్డు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ గొట్టేటి రవి మాట్లాడుతూ మొదటగా 1996 సంవత్సరంలో వియన్నాలో జరిగిన ఓ సమావేశంలో ఇంటర్నేషనల్ ఎగ్ కమిషన్ అక్టోబర్ రెండో శుక్రవారం ఎగ్ డే గా జరుపుకునే విధంగా నిర్ణయం తీసుకున్నారని అన్నారు.

గుడ్డు తినడం గురించి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజానీకానికి అవగాహన కల్పించడం, అలాగే గుడ్లు తినడం ద్వారా ఎలాంటి ఆహార పోషకాలు లభిస్తాయో అన్న వాటి గురించి తెలిపేందుకు ఈ ఎగ్ డే ని జరుపుతున్నారన్నారు.

రోగ నిరోధక శక్తిని పెంచడంలో గుడ్డును మించిన ఆహారం మరొకటి లేదని ఇప్పటికే శాస్త్రవేత్తలు తేల్చారని, కోడిగుడ్డులో 'డి' విటమిన్ అధిక మోతాదులో దొరుకుతుందని, పిల్లల ఎదుగుదలకు అవసరమైన ఆమ్లాలు, ప్రోటీన్లు శరీరంలో దెబ్బతిన్న బాగాలకు కణాల అభివృద్ధికి అవసరమయ్యే మాంసకృత్తులు పుష్కలంగా లభ్యమవుతాయని, కాబట్టి కళ్లకు అవసరమైన విటమిన్ 'ఏ' , ఎముకలు , దంతాల పటుత్వానికి అవసరమైన ' డి' విటమిన్ ఇందులో అధికం గా ఉంటాయని అందరూ గుడ్లను తినాలని అన్నారు. ఛాత్రోపాధ్యాయులు ఉడకబెట్టిన గుడ్లను ,గుడ్డు ఆకారపు పటాలను చూపిస్తూ ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథక ఇంచార్జ్ కాళిదాసు, అధ్యాపకులు ఎస్. త్రినాధ రావు జె. మాధవి, సి. ఏ. సోమయాజులు తదితరులు పాల్గొన్నారు.

# 18వ వార్డ్ మరియు19వ వార్డు లో జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రారంభం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల ఆరోగ్య దృష్ట్యా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని నేడు జీవీఎంసీ పరిధిలో విశాఖ పార్లమెంట్ సభ్యులు మరియు విశాఖ ఈస్ట్ ఇంచార్జి ఎంవీవీ సత్యనారాయణ ఆదేశాలు మెరుకు 18వ వార్డ్ మరియు19వ వార్డు లో అంగరంగ వైభవంగా జోనల్ కమిషనర్ విజయలక్ష్మి మరియు 19వ ఇంచార్జ్ సూరడా వెంకట్ లక్ష్మి దాసు మరియు 18వ వార్డు ఇంచార్జ్ పుక్కల ధనలక్ష్మి శంకర్ చేతుల మీదుగా ప్రారంభించారు. జడ్సీ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఇలాంటి పథకాలు ప్రారంభించడం చాలా ఆనందకరమని తెలియజేశారు. సభ అధ్యక్షులు సూరడా దాసు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన ఈ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రజలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆరోగ్యంగా సుఖసంతోషాలతో ఉండాలి అని అహర్నిశలు నియోజకవర్గ అభివృద్ధి మరియు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే విశాఖ తూర్పు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి , విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంవీవీ సత్యనారాయణని అఖండ మెజారిటీతో గెలిపించి మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాన్వెనెర్లు, గురూహసరదాలు, సచివాలయసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేవీ నవరాత్రులు సందర్భంగా జీవీఎంసీ 2వ లో పందిరి రాట



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): శుక్రవారం జీవీఎంసీ 2వ వార్డు సత్యనారాయణ స్వామి కొండ ప్రాంతంలో ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ వుడికిల శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో 10వ వార్డు ప్రెసిడెంట్ కంచి బోయిన వెంకట్రావు అధ్యక్షతన దేవి నవరాత్రుల పందిరి రాట పూజా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 2వ వార్డు ఇంచార్జి శిల్లా కరుణాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ యొక్క కార్యక్రమానికి బాల గణపతి యూత్ నీలాతి శ్రీను, దువ్వి సాయి, కుంచం సురేష్, ఊడికల చైతన్య, కానూరి శంకర్, బొట్ట మధు,దువ్వి రవి,సుతారి సంతోష్,సంగీటి సంతోష్, నైనా సంతోష్, కుంచం శ్రీకాంత్, గెదేల వెంకటేష్, సహకరిస్తున్నారి కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ శిల్లా వంశీ రెడ్డి, సీనియర్ నాయకులు చిల్లా సూర్యనారాయణ, వైద్య విభాగ అధ్యక్షుడు జగన్నాథ ఎల్లాజీ, మాజీ కౌన్సిలర్ చెట్ల ఎల్లయ్య రెడ్డి , శిష్టి కర్ణాల రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు డబీరు ప్రశాంతి, సచివాలయ కన్వీనర్ నమ్మి భాష, సీనియర్ నాయకులు చెట్ల నర్సి, సంతోపేట యూత్ కిల్లాడ భరద్వాజ్ రెడ్డి, మహిళ ప్రెసిడెంట్ చిల్లా ప్రమీల, జిల్లా జాయింట్ సెక్రెటరీ చెట్ల అప్పల సూరమ్మ , మద్ది లక్ష్మి, స్థానిక మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైన నీరజ



యలమంచిలి, (విశాఖ సమాచారమ్): మండల పరిధిలోని జంపపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైనట్లు శుక్రవారం నాడు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శాస్త్రి ఒక ప్రకటనలో తెలిపారు. గాజువాక మండలం కణితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి త్రో బాల్ పోటీల్లో జంపపాలెం ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న యల్లపు నీరజ తన ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈమె విశాఖ జిల్లా అండర్-17 త్రోబాల్ కు సంబంధించి రాష్ట్రస్థాయిలో జరుగు పోటీలలో పాల్గొననున్నదని ఆయన అన్నారు. పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటుగా, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

## విశాఖ ప్రజలు జగన్ రాకను ఆహ్వానించడం లేదు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వైసిపి ప్రభుత్వం నాలుగున్నర ఏళ్ల కాలంలో జగన్మోహన్ రెడ్డి పరిపాలన అప్రజాస్వామికంగా సాగిందని, ఇప్పుడు మిగిలిన వంద రోజుల కోసం విశాఖ వచ్చి ఇక్కడ నుండి పరిపాలన చేస్తాననడం హాస్యాస్పదంగా ఉందని విశాఖ ఉత్తరం శాసనసభ్యుడు గంటా శ్రీనివాసరావు విమర్శించారు. మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఎంవిపి లోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ ఋషికొండ నిర్మాణాలు టూరిజం వారి నిర్మాణాలే అని చెప్పుకొని మాట మార్చి ఎంతో గోప్యంగా రహస్యంగా చాలా ఖరీదుగా అంటే దేశంలో ఎక్కడా లేనివిధంగా ఖరీదైన మెటీరియల్స్ తో నిర్మాణాలు చేసి అక్కడ తన విలాసవంతమైన తననివాసం ఉండి పరిపాలన చేస్తాననడం అప్రజా స్వామిక విధానాలకు నిదర్శనం అన్నారు, సదరు నిర్మాణాలకు సుమారు 288 కోట్ల రూపాయలు వెచ్చించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు జగన్ పరిపాలన విధానాన్ని గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. విశాఖ ప్రజలు జగన్ రాకను ఆహ్వానించడం లేదని కావాలంటే ప్రజాభిప్రాయ సేకరణ పెట్టుకోమని ఈ సందర్భంగా సవాలు విసిరారు.చంద్రబాబు నాయుడు త్వరలోనే విడుదలై ముఖ్యమంత్రి అయి తీరుతారని ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో సమావేశంలో శాసనమండలి సభ్యుడు దువ్వారపు శ్రీనివాసరావు, ఉత్తరం నియోజకవర్గ ఇన్చార్జ్ విజయ్ బాబు పాల్గొన్నారు

# జగనన్న ఆరోగ్య సురక్ష - పేదల పాలిట సుభిక్ష అంటున్న అవంతి



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముఖ్య అతిథిగా కుసులువాడలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.

కార్యక్రమం లోభాగంగా ఆశా వర్కర్లు ఏర్పాటు చేసిన వివిధ రకాలైన స్టాల్స్ లను వైద్య శిబిరాలను అవంతి గారు పర్యవేక్షించడం జరిగింది.

దాము - ఇల్లాపు వెంకట్ జగన్ ను వైద్య శిబిరంలో వైద్య పరిక్షలు చేసుకొని ప్రజల్లో చైతన్యం పరిజ్ఞానం కల్పించి స్ఫూర్తి నింపడం చేసారు.

కార్యక్రమంను ఉద్దేశించి స్థానిక యంయల్ఏ అవంతి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం లోనే 3 లక్షలకు పైగా ఓట్లు కలిగిన అతిపెద్ద నియోజకవర్గం అయిన భీమిలి లో సంక్షేమం అభివృద్ధి క్రింద 1000 కోట్లు వ్యచ్చిస్తే అందులో భాగంగా ఒక్క ఆనందపురం మండలం కే 400 కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేయడం జరిగిందని,పరిపాలనా రాజధాని గా విశాఖ వస్తున్న తరుణం లో అన్ని రకాల వనరులు ఉన్న భీమిలి లో ఉండి పాలన అందించడానికి భీమిలి ఎంపిక చేసుకోవడం సంతోషించ దగ్గ విషయం అని,అలాగే ఇదే ఆనందపురం లో గత ప్రభుత్వాలు వేములవలస లో పేదవారికి ఇళ్ళు ఇవ్వకపోగా కోర్టు లో కేసు వేస్తే కోర్టు లో జయించి పేదలు అందరికి నా పాలనలో అందించడం జరిగింది అని,గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పర్యటన లో గుర్తించిన సమస్యలు పరిష్కారం చేయడం జరిగిందని, అంచెలంచెలుగా భీమిలి అభివృద్ధి కి కట్టుబడి ఉన్నానని జగనన్న ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని,కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా లంచం లేకుండా వాలంటీర్లు ద్వారా పాలన అందిస్తూ నూతన పాలన కు శ్రీకారం చుట్టి పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం అనుసరించేలా పాలన చేసి పేదల మనసుల్లో ఉన్నారని పేదల కళ్ళల్లో ఆనందమే చూడటమే జగనన్న లక్ష్యం అని,పేదలకు సేవలు అందించడం లో తండ్రి ఒక అడుగు వేస్తే ఆయన కుమారుడైన జగనన్న పది అడుగులు వేసి రాజన్న రాజ్యం జగనన్న తోనే సాధ్యం అనేలా పాలన అందించారని, నియోజకవర్గం అభివృద్ధి కి కట్టుబడి ఉన్నానని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రతీ పేదవాడి మెరుగైన ఆరోగ్య సంజీవిని కనుక ఉచిత వైద్యం అందించే దీనిని ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలని గ్రామాల్లో ఇంటింటికి తిరిగి నాయకులు కార్యకర్తలు వాలంటీర్లు ఆశా వర్కర్లు ప్రచారం చేసి వైద్య శిబిరం కి వచ్చేలా చేయాలని మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు - వైద్యలు - వైద్య సిబ్బంది - మండలం వైసిపి శ్రేణులు - సచివాలయం కన్వీనర్ లు గృహ సారథులు - ఆశా వర్కర్లు - కార్యకర్తలు - ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్ నారాయణ మూర్తి చిత్రాలు సందేశాత్మకంగా ఉంటాయి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రముఖ సినీ నటుడు, నిర్మాత, దర్శకులు ఆర్ నారాయణ మూర్తి విజ్ఞప్తి మేరకు శుక్రవారం విడుదలైన యూనివర్సిటీ అనే చలనచిత్రాన్ని అనకాపల్లి వైసీపీ పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ , లీడర్ విల్లూరి రమణమూర్తి , ఇతర సభ్యులతో కలిసి చలనచిత్రాన్ని మొదటి రోజు మొదటి ఆటను వీక్షించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ ఆర్ నారాయణ మూర్తి తీసే ప్రతి సినిమా ఆలోచనత్మకంగానూ సందేశాత్మకంగాను ఉంటుందని అన్నారు. లాభాపేక్ష లేకుండా ప్రజలను చైతన్యపరిచే చిత్రాలను తీయడంలో ఆయనకు ఆయనే సాటి అని అన్నారు.

ఈ సినిమా వీక్షించిన వారిలో 80 వ వార్డు ఇంచార్జ్ కొణతాల భాస్కర్, బొడ్డపాటి చిన్న రాజారావు, జగన్నాథ్ స్వామి ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ దాడి ఈశ్వరరావు, యల్లపు శ్రీనివాస్, ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు మళ్లీ రమణబాబు, ఇంటి త్రినాథ్, దొడ్డి రమణ, కటారి దేముడు, కొత్త గోపికృష్ణ, దాడి రాము,పలక కాసులు, ఉండ్రాల కన్నారావు, నమ్మి రమణ, కోటిపల్లి శ్రీను,మల్ల రామచంద్రరావు, రేభక ఇంద్ర కుమార్, కోయిలాడ నాగు, కొణతాల పరదేశి నాయుడు, ఓమ్మి శ్రీను,నందవరపు కుమార్, దాడి శ్రీను, బండి రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నూకంబిక అమ్మవారి దశమి ఉత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించిన మంత్రి అమర్నాథ్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి శ్రీ నూకాంబికా అమ్మవారి దశరా శరన్నవరాత్రి మహోత్సవములు సందర్భంగా అమ్మవారి గోడపత్రిక ను కరపత్రాలను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చేతులమీదుగా ఆవిష్కరణ జరిగింది.. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, మరియు ఆలయ ధర్మకర్తలు బుద్ధ నర్సింగరాజు, పీలా లక్ష్మి శ్రీనివాసరావు, ఆడారి ఉమా శ్రీనివాసరావు, గొల్లవిల్లి నర్సింగరావు, కోడూరు రవీంద్రనాథ్, శ్రీమతి పాము అనురాధ సన్నిబాబు, కంటపల్లి శోభారాణి వెంకటరావు, మల్లవరపు ఈశ్వర్రావు, యనమండ్ర శ్రీనివాసు, వైస్సార్సీపీ యువజన నాయకులు కొణతాల శ్యాం లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ నూతన పాలకవర్గం సారథ్యం లో అమ్మవారి దసరా ఉత్సవాలు ఈసారి మరింత ఘనంగా నిర్వహించాలని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసు కోవాలని, అదే సమయంలో నూకా లమ్మ అమ్మవారి ఆలయ పునర్ నిర్మా ణం శరవేగం తో కొనసాగించి జాతర కల్లా అమ్మవారి మూలవిరాట్ దర్శనం భక్తులకు అందించాలని అన్నారు.

# 5వ రోజు యలమంచిలిలో కొనసాగిన విజయ్ బాబు పాదయాత్ర



యలమంచిలి, (విశాఖ సమాచారమ్): మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును ను అరెస్ట్ చేసినప్పటి నుంచి తనదైన శైలిలో విభిన్న రీతిలో విన్నూత్నముగా అనేక విధాలుగా నిరసన తెలిపిన టీడీపీ మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు, నియోజకవర్గ ఇంచార్జ్ ల ఆదేశాలను పాటిస్తూ గత 4 రోజులుగా యలమంచిలి మండలంలో పాదయాత్ర చేస్తూ పలు ఆలయాలను సందర్శించిన మాజీ ఎంపీపీ కొలుకులూరి విజయబాబు శుక్రవారం నియోజకవర్గ కేంద్రమైన యలమంచిలి పట్టణంలో టీడీపీ నాయకులతో కలిసి పాదయాత్ర చేస్తూ కొత్తఎర్రవరం పాలిమేరమ్మ గుడి దగ్గర నుంచి ఉదయం 9.30 గంటలకు యలమంచిలి పట్టణంలో గల కొత్తపేట శివాలయం, అయ్యప్ప స్వామి, ,సంతోషిమాత, కామాక్షమ్మ,అంజనేయ స్వామి ఆలయాలతో పాటుగా శివుని పార్వతి దేవి విగ్రహాలు,అంజనేయ స్వామి, త్రిమూర్తుల స్వామి ఆలయాలుకు పాదయాత్రగా వెళ్లి దర్శించుకుని తమ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు త్వరగా విడుదల కావాలని ఆ దేవుడి అనుగ్రహముతో చంద్రబాబు ఆరోగ్యం బాగుండాలని కోరుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలోజిల్లా కార్యవర్గ కార్యదర్శి నాగేశ్వరావు యలమంచిలి పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, రైతు అధ్యక్షులు కొఠారి సాంబ,కార్యదర్శి ఆడారి రమణబాబు, మాజీ జెడ్పిటిసి రాజాన నారాయణమ్మ, క్లస్టర్ ఇంచార్జ్ ఆడారి ఆదిమూర్తి, బోద్ధపు శ్రీను, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, మాజీ కౌన్సిలర్స్ గంగాధర్,శ్రీను, నాగేశ్వరరావు, రవి, ఓమ్మిదేవుడు,రాము,మజ్జి రాంబాబు,సాగర్ హుస్సేన్, ఊడి రామకృష్ణ, యడ్ల నారాయణరావు,ఎస్ నూకరాజు, దాడిశెట్టి పైడియ్య, కరణం వెంకటేష్, బిశెట్టి చిన్నారావు, ఆది బాబు, కిలాడి చిన్నబ్బాయి, లాలం రామకృష్ణ, అర్ శ్రీను,తప్పెట్ల శ్రీను, కొల్లి త్రినాథ్ రాజాన గోవింద్ బంగారు దేవుడు,జనసేన నాయకులు లాలం సోమ నాయుడు,అనపర్తి రాజు, కార్యకర్తలు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యమే నా లక్ష్యం .. సర్పంచ్ మోటూరు



పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం రావాడ పంచాయతీ గొల్లగుంట గ్రామంలో మంచినీటి బోరు వద్ద అపారిశుద్యం సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టిన సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు శుక్రవారం పంచాయతీ కార్యదర్శి అనురాధ ను వెంటపెట్టుకొని బోరు చుట్టూ ప్లాట్ పారం నిర్మాణం, బోరు వద్ద వాడుక నీరు పోవుటకు రోడ్డు అవతల ఉన్న కాలువకు పైపులు ద్వారా నీరు వెళ్లే విధంగా సంబంధిత కాంట్రాక్టర్ కు ఆదేశాలు ఇవ్వడంతో బోరు వద్ద పనులు జరిపించి ప్రజల ఆరోగ్యం నా లక్ష్యం అన్నారు. మంచి నీటి బోరు, గొల్లగుంట స్మశానవాటిక వద్ద బోరులు మరమ్మత్తులు గురికావడంతో రెండు బోరులను మరమ్మత్తులు చేయించారు. సమస్య పరిష్కారం అవ్వడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో పూర్తిస్థాయిలో డ్రైనేజిలు నిర్మిచాలని గ్రామస్తులు సర్పంచ్ ను కోరగా నిధులు చూసుకొని పనులను త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు సైరా బేగం, గ్రామస్తులు షేక్ ఆలీ, జలీల్, జాకీర్ హుస్సేన్, మక్బుద్ ఆలీ, షేక్ మదీనా, కాంట్రాక్టర్ సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.

### "జగనన్న ఆరోగ్య సురక్ష "ఇంటింటి సర్వే కార్యక్రమంలో పాల్గొన్న 2వ వార్డు నాయుకులు



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "జగనన్న ఆరోగ్య సురక్ష " కార్యక్రమం మాజీ మంత్రి భీమిలి శాసనసభ్యులు శ్రీ అవంతి శ్రీనివాసరావు గారి ఆదేశాల మేరకు శుక్రవారం జీవీఎంసీ 2వ వార్డు సత్యనారాయణ స్వామి కొండ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటి సర్వే కార్యక్రమంలో పాల్గొన్న మహిళా ప్రెసిడెంట్ చిల్లా ప్రమీల, శిష్టికర్ణాల రాష్ట్రలి లిమహిళా అధ్యక్షురాలు డబీరు ప్రశాంతి గారు, సీనియర్ నాయకురాలు చెట్ల అప్పలసూరమ్మ, వైద్య విభాగ అధ్యక్షులు జగన్నాథ ఎల్లాజీ, కిల్లాడ భరద్వాజ్ రెడ్డి, బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ కంచుబోయిన వెంకట్రావు పాల్గొన్నారు.

## నాలుగవ తరగతి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించిన ప్రభుత్వం



పరవాడ, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో పని చేస్తున్న నాల్గవతరగతి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం, రాష్ట్ర అధ్యక్షులు గోపాలకృష్ణ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో రాష్ట్ర సబార్డినేట్ లను పారిశుధ్య పనులకు కాకుండా ఆఫీస్ సబార్డినేట్‌లకు జాబ్ చార్ట్ ప్రకారం అటెండర్ విధులను కేటాయించాలని రాష్ట్ర సంఘం తరుపున కోరారు. ఈ విషయం పై స్పందించిన డాక్టర్.రామిరెడ్డి పబ్లిక్ హెల్త్ & ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ రాష్ట్రంలోని అన్ని డి ఎం హెచ్ ఓ ఎస్ లను జిల్లాల్లోని పిహెచ్‌సిల వైద్యాధికారులందరికీ ఆఫీస్ సబార్డినేట్ సిబ్బంది సేవలు వారి జాబ్ చార్ట్ ప్రకారం మాత్రమే చేయమని రోజువారీ వేతన కార్మికులను కూడా పనిలో నిమగ్నం చేయాలని ఆర్డర్ ఇవ్వడం జరిగిందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. చంద్రశేఖర్ పత్రికా రూపంగా తెలియ చేసారు.రాష్ట్ర సంఘం మరియు వైద్య ఉద్యోగుల తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

## ముద్దుర్తి లో జగనన్న ఆరోగ్య సురక్షకార్యక్రమం



చోడవరం, (విశాఖ సమాచారమ్): చోడవరం నియోజకవర్గం, ముద్దుర్తి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శుక్రవారం కరణం ధర్మశ్రీ హాజరయ్యారు. ముద్దుర్తి గ్రామస్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం వచ్చాక ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాలు ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చా రనిఅన్నారు.ఆరోగ్యమే మహాభాగ్యం అనే సంకల్పంతో,ఈ రోజు రాష్ట్ర ప్రజల ఆరోగ్యం మీద ప్రత్యేక శ్రద్ధతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టారు అన్నారు.

# విద్యార్థి దశనుండే భవిష్యత్ ప్రణాళికతో అడుగులు వేయాలి



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** విద్యార్థులు నైపుణ్యంతో అడుగులు వేయాలని, నేటినుండే ప్రతీ క్షణాన్ని సద్వినియోగం చేసుకోవడం అలవర్చుకోవాలని భీమిలి మండల విద్యాశాఖాధికారిని ఎమ్. శివరాణి అన్నారు.

శుక్రవారం ఉదయం భీమిలి గొల్లలపాలెంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంను ఆమె సందర్శించి తల్లిదండ్రులు, విద్యార్థినులతో మాట్లాడారు. విద్యార్థులందరూ దసరా సెలవులకు ఇంటికి వెళుతున్న సందర్భంలో కొన్ని సూచనలు ఇచ్చారు. నవంబర్ నెలలో జరుగు సెమిస్టర్-1 పరీక్షలకు సన్నద్ధం కావాలని అన్నారు. ఇంతవరకు పాఠశాలలో ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను రివిజన్ చేయాలని, తెలుగు మాతృభాషతో పాటు, ఆంగ్లంలో కూడా ప్రావీణ్యం పొందాలని అన్నారు. ఇంట్లో ఉన్న సహచర కుటుంబ సభ్యులతో ఇంగ్లీష్ లో మాట్లాడటం అలవర్చుకోవాలని సూచించారు. భవిష్యత్ ప్రణాళిక ఇప్పటినుండే సిద్ధం చేసుకోవాలని, ప్రతీ క్షణాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పిల్లలపట్ల, వారి రోజువారి దినచర్యలుపట్ల తల్లిదండ్రులు గమనిస్తూ మీరూ తగిన ప్రోత్సాహం అందించాలని ఎమ్ఈఓ ఎమ్. శివరాణి విజ్ఞప్తి చేసారు. పాఠశాల ప్రిన్సిపాల్ గంగా కుమారి మాట్లాడుతూ దసరా సెలవుల నేపథ్యంలో ఉపాధ్యాయులు ఇచ్చిన హెూమ్ వర్కును పూర్తిచేస్తూ, మొదటి సెమిస్టర్ కు బాగా ప్రిపేర్ కావాలని అన్నారు. ఈ సందర్భంగా ఎఫ్ఏ-2 లో ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఎమ్ఈఓ చేతులమీదుగా ప్రసంశాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు జిల్లాకు కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రి నారాయణ స్వామి



**విజయనగరం:** జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులకు అవసరమైన ఉపకరణాలను కేంద్ర ప్రభుత్వ సంస్థ అలిమ్ కో సహాయంతో పెద్ద ఎత్తున పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. నగరంలోని రాజీవ్ స్టేడియంలో శనివారం ఉదయం 10 గంటలకు నిర్వహించే కార్యక్రమంలో జిల్లాలోని 434 మంది విభిన్నప్రతిభావంతులకు ఒక్కొక్కరికి రూ.42 వేలు విలువైన బ్యాటరీతో నడిచే మోటరైజ్డ్ మూడు చక్రాల సైకిళ్లను కేంద్ర సామాజిక సాధికారిత సహాయ మంత్రి ఏ.నారాయణ స్వామి శనివారం జరిగే కార్యక్రమంలో అందజేయనున్నారు. దీంతోపాటు విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో గుర్తించిన 310 మందికి ఉపకరణాలు అందజేసేందుకు ఏర్పాట్లు చేశారు. జిల్లాలో ఈ ఏడాది ఏప్రిల్ నెలలో నియోజకవర్గాల వారీగా నిర్వహించిగ గుర్తింపు శిబిరాల ద్వారా 2337 మందికి ఉపకరణాలు అందజేసేందుకు గుర్తించగా వారందరికీ ఆయా నియోజకవర్గాల్లో పంపిణీకి కూడా ఏర్పాట్లు చేస్తున్నారు.

కేంద్ర మంత్రి పర్యటన నేపథ్యంలో రాజీవ్ స్టేడియంలో ఉపకరణాల పంపిణీ ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ శుక్రవారం స్టేడియంను సందర్శించి ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే విభిన్నప్రతిభావంతులకు కూర్చొనేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, వచ్చిన లబ్దిదారులు, వారి సహాయకులకు భోజన వసతి సమకూర్చాలని ఆదేశించారు. విభిన్నప్రతిభావంతులకు కేటాయించిన బ్యాటరీతో కూడిన ట్రై సైకిళ్లను ఎలా వినియోగించాలనే అంశంపై కూడా అవగాహన కల్పించాలన్నారు. వీటిని ఆయా మండలాలకు పంపించేందుకు రవాణా ఏర్పాట్లు చేయాలని రవాణాశాఖ అధికారులను జె.సి. ఆదేశించారు. పంపిణీ కోసం అవసరమైన సహాయ సిబ్బందిని, సహకారాలను మునిసిపల్ కార్పొరేషన్ ద్వారా అందించాలని మునిసిపల్ కమిషనర్ శ్రీరాములు నాయుడుకు సూచించారు. వేదిక వద్ద ఏర్పాట్లు చేయాలని మెప్మా పి.డి. సుధాకర్‌కు సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేయాలని డి.ఇ. ధర్మరాజు, ఏ.డి.ఇ.లను ఆదేశించారు. ఆయా శాఖల అధికారులను సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని విభిన్నప్రతిభావంతుల శాఖ ఏ.డి. జగదీష్‌కు సూచించారు. డి.సి. హెచ్.ఎస్. డా.గౌరీశంకర్, డి.ఎస్.ఓ. మధుసూధన్, సెట్విజ్ సి.ఇ.ఓ. రాంగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మహిళలు పారిశ్రామిక వేత్తలుగా మార్చడమే లక్ష్యం



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** గిరిజన మహిళలను పారిశ్రామిక వేత్తలుగా మార్చడమే వన్ ధన్ వికాస కేంద్రాల లక్ష్యమని ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్ అన్నారు. ట్రైబల్ కో - ఆపరేటివ్ మార్కెటింగ్ డెవలప్మెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ట్రైఫెడ్) అందిస్తున్న సహకారాన్ని గిరిజన మహిళలు సద్వినియోగం చేసుకొని పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని సూచించారు. స్థానిక కాఫీ హౌస్ లో ఐటిడి ఏ, వెలుగు,ట్రైఫెడ్ సంయుక్తంగా విడివికేల ఉత్పత్తులపై శుక్రవారం ఏర్పాటు చేసిన ట్రైబల్ ఆర్టిజాన్ ఎంప్యానెల్మెంట్ మేళాకు పి ఓ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలని సూచించారు.

విడివికెల ఆధ్వర్యంలో అదనపు విలువలను జోడించిన గిరిజన ఉత్పత్తులను ఇతర రాష్ట్రాలలో విక్రయించాలని చెప్పారు. ఏజెన్సీలో సాగు చేస్తున్న ఆర్గానిక్ కాఫీ ప్రపంచ స్థాయిలో మంచి గుర్తింపు పొందిందన్నారు. జి 20 సదస్సులో జి 20 దేశాల ప్రతినిధులకు భారత ప్రధాని అరకు కాఫీని బహుమతులుగా అందించారని చెప్పారు. గిరిజన ఉత్పత్తులు రాష్ట్రాలు దాటి వెళ్లాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్థికంగా అభివృద్ధి చెందాలని చెప్పారు.

ట్రైఫెడ్ ఆర్ . ఎం, ఎస్ శ్రీనివాసన్ మాట్లాడుతూ గిరిజన ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తామన్నారు. విశాఖపట్నంలో రెండు విడివికె మార్టులు ఉన్నాయని, మరొక మార్టును విశాఖ బీచ్లో ఏర్పాట చేస్తామన్నారు. అనంతరం విడివికెలు ఉత్పత్తులపై ఏర్పాటు చేసిన స్టాల్సును పరిశీలించారు. చీపుళ్ల తయారీ, పసుపు, తెల్లరాజ్మా, ఎర్ర రాజ్మా, చీపుళ్లు, అల్లం పౌడర్, కాఫీ పౌడర్, శీకాయ పౌడర్, పాలపిండి, కొర్రలు, జీడిపప్పు, చిరుధాన్యాల బిస్కెట్లు తయారీలను ప్రదర్శనలు ఆకట్టు కున్నాయి.

ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పి డి వి. మురళి, కాఫీ బోర్డు డిడి రమేష్, జి సిసి డి ఎం సింహాచలం, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సి.హెచ్ దేవి, వెలుగు సిబ్బంది, విడివికెల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# 26వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కె.కె రాజు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ ఉత్తర నియోజకవర్గం 26వార్డు 1086128 పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం నిధులు 20లక్షల రూపాయల వ్యయంతో బోరావారి వీధి,లలితా నగర్ ప్రాంతాల్లో సి.సి డ్రైన్లు మరియు పలు అభివృద్ధి పనులు కోసం శంకుస్థాపన కార్యక్రమం బోరావారివీధి సచివాలయం వద్ద 26వార్డు ఇంచార్జ్ పీలా వెంకటలక్ష్మీ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో JCS మండల కన్వీనర్ బులుసు జగదీశ్,26వార్డు నాయకులు బొడ్డేటి కిరణ్, యం. సునీల్, విజయ్ పాల్,పి.రమాదేవి,ఈ. ప్రకాష్, శ్యామల, శేషు, హరి, ఫరూక్, సుశీల, జి.లక్ష్మి, నవ్వాబ్, బాబ్జాన్, రామారావు, శ్రీను, వి.రవి, యస్. రామారావు, గ్రామ పెద్దలు,సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు, మహిళలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి లో అమలవుతున్న పథకాలకు అధికారులు సహకరించాలి



విజయనగరం: జాతీయ స్థాయిలో అమలవుతున్న పథకాలను సక్రమంగా ప్రజలకు చేరువయ్యేలా అధికారులు సహకరించాలని పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్ర శేఖర్ పేర్కొన్నారు. డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ కో ఆర్డినేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియం లో ఎం.పి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశం లో సంసద్ ఆదర్శ గ్రామ యోజన పథకం క్రింద అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల పై జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తో కలసి సమీక్షించారు. ఉపాధి హామీ పథకం అమలు లో జాతీయ స్థాయి లో జిల్లా ముందంజ లో ఉండడం పట్ల అభినందిస్తూ అలాగే కొనసాగించాలని అన్నారు. గడప గడప కు మన ప్రభుత్వం బిల్లులను వెంటనే అప్లోడ్ చేయాలని, పనులు వేగంగా జరిగేల చూడాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. జల జీవన్ మిషన్ క్రింద ఇంటింటికి కుళాయి కార్యక్రమం శత శాతం పూర్తి చేయాలన్నారు. అర్హత ఉండి పించన్ అందని వారికీ పించన్ వెంటనే అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

జాతీయ రహదారుల అభివృద్ధి లో భాగంగా వేస్తున్న రోడ్లకు సంబంధించి లారీ లు గ్రామాల్లో ఎక్కువగా తిరగడం వలన గ్రామ రహదారులు పాడైపోతున్నాయని, ముఖ్యంగా పూసపాటి రేగ వద్ద, గజపతి నగరం వద్ద ఇలాంటి పరిస్థితి ఉందని, అందుకు తగు చర్యలు తీసుకోవాలని ప్రజా ప్రతినిధులు కోరారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ నేషనల్ హై వే అథారిటీ వారికీ ఆదేశాలు జరీ చేస్తామని తెలిపారు.

సంసద్ ఆదర్శ గ్రామ యోజన (సాగి) పథకం క్రింద జిల్లాలో 5 మండలాల్లో 5 గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందని ఈ గ్రామాల్లో చేపడుతున్న కార్యక్రమాల పై అధికారులను ఎం .పి ప్రశ్నించారు. చీపురుపల్లి మండలం లో రావివలస, బొబ్బిలి మండలం లో పక్కి, దత్తి రాజేరు మండలం లో టి.బూర్జవలస, డెంకాడ మండలం లో అమకాం , వంగర మండలం లో తలగాం గ్రామాలను సాగి పథకం క్రింద అభివృద్ధి చేయడానికి ఎంపిక చేసామని, ఈ గ్రామాల్లో ఏ ఏ కార్యక్రమాలు జరుగుతున్నదీ తెలియజేయాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ ఆయా మండలాల్లో మండల ప్రత్యేకాధికారులు వారానికి ఒకసారి ఆ గ్రామాలను సందర్శించి సర్పంచ్ లు, ఇతర ప్రజా ప్రతినిధులతో కలసి చర్చించాలని సూచించారు. సివిల్ పనులే కాకుండా ఆరోగ్యం, న్యూట్రిషన్, మహిళల స్థితిగతులు, నైపున్యాభివృద్ధికి అవకాశాలు, తదితర సామజిక అంశాలను కూడా స్టడీ చేసి నివేదిక అందించాలని తెలిపారు. ఒక గ్రామం ఆదర్శ గ్రామంగా మారడానికి కావలసిన అన్ని రకాల వసతులను, అవసరాలను గుర్తించాలని సూచించారు. ప్రతి వారం ప్రత్యేకాధికారి వారి పర్యటన లో గుర్తించిన అంశాలను, చేపట్టిన కార్యక్రమాలను నివేదిక రూపం లో అందించాలని, ఇక పై ప్రతి వారం సమీక్ష చేస్తానని కలెక్టర్ తెలిపారు. అందుకోసం సి.పి.ఓ ఒక ఫార్మాట్ తయారు చేసి వెంటనే సర్క్యులర్ ఇవ్వాలని ఆదేశించారు.

ఈ సమావేశం లో ఎం.ఎల్.సి ఇందుకూరు రఘురాజు, సహాయ కలెక్టర్ వెంకట త్రివినాగ్, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ రాజ్ కుమార్ , జిల్లా అధికారులు, సర్పంచ్ లు, ఎం.పి.పి లు పాల్గొన్నారు.

# గర్భస్థ లింగ నిర్ధారణ చేస్తే క్రిమినల్ కేసులు



**విజయనగరం:** గర్భస్థ లింగ నిర్ధారణ చేసినవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్.భాస్కరావు హెచ్చరించారు. గర్భధారణ పూర్వ మరియు గర్భస్థ పిండ ప్రక్రియ చట్టం-1994 అమలుపై జిల్లా స్థాయి, ఉప జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశాలు శుక్రవారం డిఎంఅండ్ హెచ్ఓ కార్యాలయంలో జరిగాయి.

ఈ సమావేశంలో డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ, చట్టంలోని అంశాలను వివరించారు. గర్భస్థ పిండ పరిస్థితి, వ్యాధుల గుర్తింపు తదితర పరీక్షలకు ఉపయోగించవలసిన యంత్రాలను, లింగ నిర్ధారణకు ఉపయోగిస్తే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన చట్టంలోని అంశాలను ఖచ్చితంగా అమలు చేయాలని, స్కానింగ్ సెంటర్లను తరచూ తనిఖీ చేయాలని ప్రోగ్రామ్ అధికారులకు సూచించారు. అసిస్టెడ్ రీ ప్రొడక్టివ్ టెక్నాలజీ రెగ్యులేషన్ చట్టం-2021, సరోగసి రెగ్యులేషన్ చట్టం-2021 ప్రకారం జిల్లాలోని ఫెర్టిలిటీ కేంద్రాలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని స్పష్టం చేశారు. అజెండాలోని అంశాలపై చర్చించారు.

సమావేశంలో వ్యాధినిరోధక టీకా అధికారి, పిసిపి అండ్ డిటి నోడల్ ఆఫీసర్ డాక్టర్ అచ్యుతకుమారి, డిప్యుటీ డిఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఎన్.సూర్యనారాయణ, స్త్రీవ్యాధి వైద్య నిపుణులు డాక్టర్ అరుణ శుభశ్రీ, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఆర్.సుజాతదేవి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పివిఎస్ జయలక్ష్మి, నేచర్ ఎన్‌జిఓ ప్రతినిధి జికె దుర్గ, ప్రయివేటు స్కానింగ్ సెంటర్ల ప్రతినిధి డాక్టర్ జెసి నాయుడు, చినతల్లి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు సంపూర్ణ అరోగ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను నిర్వహిస్తోందని ఐటిడిఏ పి ఓ వి. అభిషేక్ అన్నారు. స్థానిక పాత పాడేరు గ్రామ సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్షా వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. వైద్య శిబిరం వద్ద ఏర్పాటు చేసిన రిజిస్ట్రేషన్ కౌంటర్లు, మందుల పంపిణీ, స్క్రీనింగ్ పరీక్షలు, రక్త పరీక్షలు, విభాగాలను,పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్న ఐసిడిఎస్ స్టాల్ను పరిశీలించారు. రోగులతో మాట్లాడి జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమంలో అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు ఆహార పంపిణీని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ అందరికి సంపూర్ణ ఆరోగ్యం ఉండాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్యాధికారులు ఇచ్చిన మందులు సక్రమంగా వినియోగించా లని చెప్పారు. కొంత మంది రోగులతో మాట్లాడుతూ మద్యం వ్యసనానికి దూరంగా ఉండాలన్నారు. మందులు ఎలా ఉపయోగించాలో అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు. కంటి వైద్య పరీక్షలు, సాధారణ వైద్య సేవలు, స్త్రీలకు వైద్య సేవలు, బి.పి., షుగర్ పరీక్షలు, హెమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నారని చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్షా వైద్య శిబిరంలో సుమారు 350 మందికి వైద్య సేవలు అందించారు.

ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పిడి వి.మురళి, డా. గోపాల క్రిష్ణ, డా. ఎం. శివ రామకృష్ణ, డా. జాఫర్ హుస్సేన్, డా. కాటంరాజు, వైద్య సిబ్బంది, హెల్త్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో నేడు సర్వసభ్య సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు వై రత్నం మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు పరిపాలన అధికారి సీతారామరాజు ఎమ్మార్ఓఅంబేద్కర్ సమక్షంలో కార్యక్రమాన్ని నిర్వహించారు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలోవైసీపీ కో ఆర్డినేటర్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ జడ్పీటీసీ కాసులమ్మ వైస్ ఎంపీపీలు నానాజీ ఈశ్వరరావు పొడగట్ల పాపారావు లోడగల చంద్రరావు మనిరాజు ఎంపీటీసీలు కో ఆప్షన్ మెంబెర్స్ సర్పంచులు వివిధ శాఖల అధికారులు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

# ప్రకృతి ఆధారంగా పంటలు పండించి ఆరగించుదాం



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రకృతి ఆధారంగా పంటలు పండించి ఆరగించుదాం అని భీమునిపట్నం లోని కేజీబీవీ హై స్కూల్ ప్రిన్సిపాల్ కుమారి గంగ పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం ఎకో వైజాగ్ లో భాగంగా కేజీబీవీ హై స్కూల్ విద్యార్థుల చేత గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవో మిద్దె తోటలు , ఖాళీ ప్రదేశాల్లో కూరగాయలు పెంచడం అనే అంశం మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవిడ మాట్లాడుతూ ఎకో వైజాగ్ వైజాగ్ ను జయప్రదం చేద్దాం మన ఇంటికి కావలసిన ఆకుకూరలు కాయగూరలు మన ఇంటి వద్ద పండించుకుందాం, అలాగే విద్యాసంస్థల్లో విద్యార్థులకు వారి ద్వారా వారి కుటుంబీకులకు అవగాహన కల్పిద్దామని అన్నారు. ప్రస్తుతం మన తింటున్న ఆహారంలో వినియోగిస్తున్న రసాయన ఎరువులు, రసాయన క్రిమిసంహారకాలు, రసాయన పలుకుచేత మందులు మనల్ని అధికంగా అనారోగ్యానికి గురి చేస్తున్నాయని వివరించారు.

ఈ కార్యక్రమంలో అధ్యాపకురాలు పావని మాట్లాడుతూ మన ఆరోగ్యం మన భుజించే ఆహారంతోనే ముడిపడి ఉంటుంది అన్నారు. విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థులంతా చదువు ఆటపాటలతో పాటు మొక్కలు పెంచడం కూడా నేర్చుకోవాలని కోరారు. మనం పీల్చే గాలి మనం వినియోగించుకున్న ఆక్సిజన్ ఇవన్నీ మొక్కలు నుండే వస్తున్నాయి కాబట్టి వాటిలో పెంచడం మన బాధ్యత అని వివరించారు.

ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం వ్యవస్థాపక కార్యదర్శి తమ ఇళ్ల చుట్టూ, పైకప్పుల పైన కూరగాయ పంటలు, ఆకుకూరలు ప్రకృతి ఆధారంగా ఎలా పండించుకోవాలి మన వద్ద మిగిలిపోయిన కూరగాయల వ్యర్థాలను ఏ విధంగా ఎరువు తయారు చేసుకోవాలి. బియ్యం కడిగిన పప్పులు కడిగిన నీళ్లను ఏ విధంగా వినియోగించుకోవాలి అన్నది వివరించారు.

ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఆర్ కీర్తి, కుసుమ కిరణ్, కె యశోద, పి.శాంతి, బివి స్రవంతి, పి వసంత, జి మహాలక్ష్మి, టి యశోద, గ్రీన్ క్లైమేట్ టీం సభ్యులు జె రాజేశ్వరి, జె.రవితేజ పలువురు విద్యార్థినులు పాల్గొని మాట్లాడారు.

# దివ్యాంగుల హక్కులు, చట్టాలు మరియు ఉపకరణాలు వినియోగంపై అవగాహన సమావేశం



చోడవరం, (విశాఖ సమాచారమ్): మండలంలో గల దివ్యాంగ పిల్లల తల్లిదండ్రులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మేడివాడ సహిత విద్యా విభాగం వనరుల గదిలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. రామారావు గారి అధ్యక్షతన దివ్యాంగుల యొక్క హక్కులు, చట్టాలు మరియు ఉపకరణాల వినియోగంపై అవగాహన సమావేశంను ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు, జగన్నాథ నాయుడులు నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వంకాయల రామారావు గారు మాట్లాడుతూ దివ్యాంగులు వారి తల్లిదండ్రులు దివ్యాంగుల యొక్క హక్కులు మరియు చట్టాలను తెలుసుకొని వాటిని సద్విని యోగపరచుకోవాలని అన్నారు. అలాగే మండలంలో దివ్యాంగులకు ఇచ్చిన ఉపకరణాలను, బోధనోపకరణ సామాగ్రిని జాగ్రత్తగా వాడుకోవాలని అన్నారు. ప్రభుత్వం దివ్యాంగులకు అన్ని రకాల సేవలు మరియు సదుపాయాలను అందించడం తోపాటు ఉచితంగా ఉపకరణాలను, అలవెన్సును అందించడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు, జగన్నాథ నాయుడు, ఉపాధ్యాయులు ఎర్రయ్య, కృష్ణవేణి, దివ్యాంగ పిల్లలు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కనకదుర్గమ్మ దశమి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి గవరపాలెంలో ప్రసిద్ధి చెందిన శతకం పట్టు శ్రీ కనకదుర్గ అమ్మవారి దసరా ఉత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయని ఆలయం వ్యవస్థాపకులు పివి రమణ, ఆలయ నిర్వహకులు కాండ్రేగుల నాయుడు, చైర్మన్ కర్రి సన్యాసినాయుడు, తెలిపారు. ఆలయం చుట్టూ తాటాకులు పందిర్లు, మాలధార భక్తులకు బిక్ష చేయుటకు ఏర్పాట్లు చేసామన్నారు.

పట్టణంలో అమ్మవారి ఊరేగింపుకు రథం కూడా సిద్ధం చేశామని, ఈ నవరాత్రి తొమ్మిది రోజుల లో అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేశామని, ఆలయ పరిసర ప్రాంతాలు చుట్టూ విద్యుత్ కాంతులతో లైటింగ్ ఏర్పాటు చేశామని నిర్వాహకులు తెలియజేశారు. , శ్రీ నూకంబిక దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ,పాలిమేర శ్రీను, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# 20 అట్టపెట్టెల్లో రూ.42 కోట్లు దాచిన కాంట్రాక్టర్



కర్ణాటకలో అదాయ పన్ను శాఖ అధికారులు సోదాలు నిర్వహించారు.. ఏక కాలంలో 12 చోట్ల ఈ దాడులు కొనసాగించారు. కర్ణాటకకు చెందిన పలువురు కాంట్రాక్టర్ల నివాసాలపై ఈ సోదాలు జరిగాయి. మొత్తం ఐదుగురు కాంట్రాక్టర్ల నివాసాలపై ఈ సోదాలు నిర్వహించారు ఐటీ అధికారులు. కాంట్రాక్టర్ల అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అంబికానాథ్ నివాసంతో పాటు పలువురు కాంట్రాక్టర్ల నివాసాలపై దాడి చేసి తనిఖీలు నిర్వహించారు.

అంబికానాథ్ నివాసంలో నుండి 20 అట్టపెట్టెలు స్వాధీనం చేసుకున్నారు. వీటిలో సుమారు 42 కోట్ల రూపాయలు ఉన్నట్టు ఐటీఅధికారులు గుర్తించారు..ఇలా మొత్తం ఐదుగురు కాంట్రాక్టర్ల నివాసాల నుండి ఐటీ అధికారులు భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. ఐటీ అధికారులు స్వాధీనం చేసుకున్న సొమ్ము అంతా అంబికానాథ్ కు చెందిన ఒక ఫ్లాట్‌లో దాచినట్లు గుర్తించారు. ఈ ఫ్లాట్ తాళం చెవి ఐటీ అధికారులకు ఇచ్చేందుకు మొదట అంబికానాథ్ నిరాకరించాడు. ఎట్టకేల ఆ ఫ్లాట్ తెరిచిన అధికారులు నోట్ల కట్టలు ఉన్న పెట్టెలను చూసి షాక్ అయ్యారు.

**డబ్బంతా తెలంగాణకు తరలించేందుకు స్కెచ్**

కర్ణాటకలో పట్టుబడిన ఈ డబ్బంతా తెలంగాణతో పాటు ఎన్నికలు జరుగుతున్న మిగతా రాష్ట్రాలకు తరలించేందుకు సన్నాహాలు చేసినట్లు విపక్ష పార్టీల నేతలు ఆరోపిస్తున్నారు. తెలంగాణ కాంగ్రెస్‌కు 25 కోట్ల రూపాయలు తరలించేందుకు ఏర్పాట్లు చేసుకున్నారని కర్ణాటక భారతీయ జనతా పార్టీ నేత మునిరత్న ఆరోపించారు. గతంలో కర్ణాటక బీజేపీ ప్రభుత్వంపై ఆరోపణలు చేసిన కాంట్రాక్టర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అంబికానాథ్ ఇంటిపై ఇప్పుడు ఐటీ సోదాలు జరగడం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. అప్పటి ప్రభుత్వ కాంట్రాక్టులు ఇచ్చేందుకు 40 శాతం కమిషన్ ఇవ్వాల్సిందిగా బీజేపీ నేతలు డిమాండ్ చేశారని ఆరోపిస్తూ.. కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ ఆందోళన చేపట్టారు. అయితే కాంట్రాక్టర్ల ఆరోపణలపై అప్పటి బీజేపీ మంత్రి మునిరత్న డిఫర్మేషన్ కేసు దాఖలు చేశారు. ఆ కేసులో అంబికానాథ్ ను అరెస్ట్ చేశారు. ఆ తరువాత బెయిల్‌పై విడుదల అయ్యారు.

**రూ.100 కోట్లు తెలంగాణకు తరలించారనుకున్నారు: బీజేపీ నేత మునిరత్న**

తాజాగా అక్టోబర్ 13న ఉదయం నుండి కర్ణాటకలో ఆదాయపన్ను శాఖ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో పట్టుబడుతున్న డబ్బు ఇతర రాష్ట్రాలకు తరలించేందుకు చేసిన ఏర్పాట్లేనని కర్ణాటక బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. తెలంగాణతో పాటు ఐదు రాష్ట్రాల ఎన్నికలకు ముందు ఈ డబ్బులు పంచాలని కాంగ్రెస్ భావించిందనీ, నవంబర్ 9 లోపు 100 కోట్ల రూపాయలు తెలంగాణకు తరలించారనుకుంటున్నారని కర్ణాటక బీజేపీ నేత మునిరత్న ఆరోపించారు. ఒక మీటింగ్ దృష్ట్యా హైదరాబాద్‌కు వచ్చిన ఆయన, ఐటీ సోదాలపై ఈ విధంగా స్పందించారు.

**తెలంగాణలో డబ్బులు పంచి కాంగ్రెస్ గెలవాలని చూస్తుంది -హరీష్ రావు**

మరోవైపు ఈ అంశానికి సంబంధించి రాష్ట్ర మంత్రి హరీష్ రావు కూడా స్పందించారు. బెంగళూరు ఐటీ దాడుల్లో కాంగ్రెస్ డబ్బులు బయటపడ్డాయని హరీష్ రావు ఆరోపించారు. తెలంగాణలో డబ్బులు పంచి కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తోందని హరీష్ విరుచుకుపడ్డారు. గతంలో కర్ణాటకలో 40 శాతం కమిషన్ గవర్నమెంట్ ఉందన్న ఆయన.. ప్రస్తుతం 50 శాతం కమిషన్ నడుస్తుందని ఆరోపించారు. అక్కడ కాంట్రాక్టర్ల నుంచి వసూలు చేసిన కాంగ్రెస్ పార్టీలు తెలంగాణకు డబ్బులు తరలిస్తున్నారన్నారు.


INVITATION TO SYMPOSIUM

*Right to Live with Dignity*

World Hospice and Palliative Care Day 2023 is a day dedicated to recognizing and celebrating the crucial role of hospice and palliative care in providing relief, comfort, and support to individuals with serious illnesses. Hospice and palliative care focus on enhancing the quality of life by addressing physical, emotional, and spiritual needs, allowing patients to live their remaining days with dignity and as pain-free as possible.

To mark the World Hospice and Palliative Care Day, Age Care Foundation (ACF) is organizing a symposium titled "Right to live with dignity" to bring together various services organizations and stakeholders. The main focus of the symposium is on issues related and relevant to the health care needs of elderly and people with serious sickness.

We invite members of organizations concerned, Homes for Aged, Organizations for Senior Citizens and Pensioners, NGOs and Nursing Colleges to take advantage of this forum to push their boundaries and to further reinforce their services.

We invite your organization to join the symposium through one or two of your office bearers or senior members. **Registration for the symposium is free but compulsory.**

COMPASSIONATE COMMUNITIES
Together for Palliative Care
14 OCTOBER 2023
WORLD HOSPICE & PALLIATIVE CARE DAY

Symposium

*"Right to Live with Dignity"*

Date & Time: 14-Oct-2023, 10.30 a.m. to 12.30 p m. (Lunch follows)

Venue: Best Western Plus Tejvivaan, Railway Station Road, Opp DRM Office, Visakhapatnam

**Chief Guest**

**Dr A Ravi Shankar** I.P.S.
Additional Director General of Police & Commissioner of Police, Visakhapatnam

**Guests of Honour**

**Dr K Venkateswarlu**
Prof Emeritus, Dept of Neurology
Andhra Medical College

**Prof (Dr) P Sreesudha**
Vice-Chancellor I/C
Damodaramm Sanjivayya
National Law University

**Sri G Sambasiva Rao**
Chairman,
Age Care Foundation

**Dr K Kumar Raja**
Vice-Chairman,
Age Care Foundation

**Dr N S Raju**
Managing Trustee,
Age Care Foundation

*"Compassion is the foundation of a healthy community and we all have a role to play to support each other through life"*




Sneha Sandhya
AGE CARE FOUNDATION
-Honouring the Dignity of Life

## Program

Session-1: For the elderly living in the community

- How the elderly and seriously sick can avail home care services of Age Care Foundation
- How the elderly and seriously sick can avail institutional care services of Age Care Foundation

Session-2: For the inmates of Old Age Homes

- How the elderly and seriously sick inmates can avail home care services of Age Care Foundation
- How the elderly and seriously sick can avail institutional care services of Age Care Foundation

Session-3: For every one – Dementia Care Services

- Awareness
- Screening and Early Diagnosis
- Care needs and Support

Session-4: For every one

- Living will / Advance Directives, Passive euthanasia

**For registrations send the following details through WhatsApp message to 8985854000.**

Name Mr / Mrs ________________ Age: __________
Phone: ________________ Email: __________
Organisation: ________________ Designtion: __________

**Event organised**

Sneha Sandhya
AGE CARE FOUNDATION
-Honouring the Dignity of Life

**In association with**

Rotary Club of Greater Visakha


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, ,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676